THE ANDHRA PATRIKA-MADRAS.

శ్రీ మద్భగవద్గీత
వ్యాఖ్యాన కర్త:
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
ఆ ర వ ము ద్ర ణ ము
వెల రు. 4-0-0 పోస్టేజి రు. 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

ఆంధ్రపత్రిక

భరణీ వారి
ప్రేమ
భానుమతి-నాగేశ్వరరావు
నేడే చూడండి!

Regd. No. M, 1118 సంపుటం 38. సంచిక 348 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. మంగళవారం 25-3-1952 వెల 1 అణా. హోలీ 0-1-2.

నెహ్రూ సలహాప్రకారం మద్రాసులో కాంగ్రెస్ మంత్రివర్గ నిర్మాణం

'స్వయం సహాయంపై ఆధారపడి కష్టకాలాన్ని గడిచి గట్టెక్కండి'

రాయలసీమప్రజలకుగవర్నర్ ఉద్బోధ

తక్షణం జరగాల్సిన పనులు : ప్రముఖుల విన్నపం

[ఆంధ్రపత్రిక ప్రత్యేకవిలేఖరి]

కడప, మార్చి 28 : "కేవలం ప్రభుత్వం సహాయంపైనే ఆధారపడి ఉండకుండా, స్వయంకృషితోనూ, పరస్పర సహకారంతోనూ, యీ కష్టకాలం గడిచి గట్టెక్కడానికి ప్రయత్నించండి. మనకు మనం సహాయం చేసుకుంటూ, ప్రభుత్వంతో సహకరించడం స్వరాజ్యంలో మన ధర్మం" ఆ ధర్మాన్ని మనం నిర్వహించినపుడు మన మనోభీష్టాలు సులభంగా నెరవేరుతాయి" అని మద్రాసు గవర్నర్ శ్రీ శ్రీప్రకాశ్‌గారు క్షామపీడిత రాయలసీమ పర్యటన సందర్భంలో కడపజిల్లా ప్రజల విన్నపాలకు సమాధానంగాచెప్పారు.

రాయలసీమలో గవర్నరుగారి నాలుగు రోజుల పర్యటన యీ ఉదయం కడపజిల్లాతో ప్రారంభమైంది. "ప్రజలు సుఖంగా జీవితం గడిపేటప్పుడుగాక, క్షామంతో అలమటిస్తున్న యీ సమయంలో వస్తున్నందుకు చాలా ఆచేదన పడుతున్నాను" అని గవర్నరుగారు అన్నారు.

"ఇటటి ప్రజాప్రతినిధుల విన్నపాలను వింటుంటే, ప్రభుత్వం తమదిగా ప్రజలు పరిగణించడం లేదనే భావం వాళ్లో కలుగుతోంది. ప్రభుత్వం మనదిగాదు. పరాయిది అని భావించేరోజు గతించాయి. ఈనాడు ప్రభుత్వమే ప్రజలు ప్రజలే ప్రభుత్వము. ప్రజలు తమలోతాము సహకరించి పనిచేస్తే, ఎలాంటి దుస్థితైనా తిరిగిరావచ్చు" అని శ్రీ ప్రకాశ్ యీ ఉదయం రాజంపేట ట్రావెలర్స్ బంగళాదగ్గర తమకు సమర్పింపబడిన విజ్ఞాపనలకు సమాధానం చెబుతూ యీ సలహా యిచ్చారు.

రాయలసీమలో పర్యటనార్థం గవర్నర్ శ్రీ ప్రకాశ్‌గారు నిన్న రాత్రి 10-30 గంటలకు స్పెషల్ రైలులో బయలుదేరి తెల్లవారుఝామున 8-15 గంటలకు రాజంపేట వచ్చారు. గవర్నర్ వెంట, ఆయన అంతరంగిక కార్యదర్శి పాంబయార్తి, అంగరక్షకుడు కెప్టెన్ ఆర్. డి. భగవాన్‌దాసు, క్షామనివారణ కమిషనర్ హెచ్.జడీ మద్రాసు ప్రభుత్వ రెవెన్యూశాఖ కార్యదర్శి యస్. కె. చెట్టూరు, మరికొందరు వచ్చారు.

ఉదయం 6 గంటలకు కడపజిల్లా కలెక్టరు సి. విశ్వేశ్వానందమూర్తిగారు, రైల్వేస్టేషన్‌లో, గవర్నర్ శ్రీ ప్రకాశ్‌గారికి స్వాగతం చెప్పి, జిల్లా అధికారులను, తిదితిరులను వారికి పరిచయంచేశారు. ఆ వెంటనే, మద్రాసు శాసనసభ సభ్యులు కె. కోటిరెడ్డి, పి. వెంకటసుబ్బయ్య, పి. నరసింహారెడ్డిగారలు గవర్నర్‌గారిని దర్శించి, రాజంపేటతాలూకా క్షామ పరిస్థితులను వివరపరిచారు. "ఈ తాలూకాలో నీటికొటకం మహాదారుణంగా ఉన్నదని తెలుపుతూ, వెంటనే క్షామనివారణపనులు ప్రారంభించాలని మనవిచేశారు. పిదప గవర్నరుగారు కారులో బయలుదేరి ట్రావెలర్స్ బంగళాకు వెళ్లారు. అక్కడ ప్రజాప్రతినిధుల విన్నపాలను సావధానంగా వినడానికి ఒక సమావేశాన్ని యేర్పాటుచేశారు.

రాయలసీమ క్షామం : కేంద్రప్రభుత్వాందోళన

ఆ విన్నపాలన్నీ వినినమీదట వాటికి సమాధానంగా గవర్నర్ గారు యిలా చెప్పారు.

"రాయలసీమ క్షామ పరిస్థితులను గురించి కేంద్రప్రభుత్వం చాలా ఆందోళన పొందుతున్నది. రక్షణ సహాయానికి అవశ్యకములైన పనులనిమిత్తమే గాక, శాశ్వతి ప్రయోజన నివ్వగలిగి, రాయలసీమ అభివృద్ధికి దోహద మివ్వగల పనులకోసం తగినంత డబ్బును కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి యిస్తుంది."

స్వయంసహాయం అవసరం

"ఈ ప్రాంతంలోకల్లా, నీటికరవే మరీ ఘోరంగాఉన్నది. మనకు త్రాగడానికి గుక్కెడు నీళ్లు గూడా లేకుండా చేసే ప్రకృతి చాలా క్రూరంగా ప్రవర్తించింది. వరసగా నాలుగేండ్లుగా రాయలసీమలో వర్షాలు లేవు. ఇందుమూలంగా సంభవించిన యీ నీటి క్షామం నెల్లూరు నేడలా. బావులుత్రవ్వుకోవడమే ఈ క్షామమైన మార్గం. ప్రత్యక్షంగా కష్టాలను అనుభవిస్తున్నప్పుడు, యేవాడో ఫలితమిచ్చే దీర్ఘకాలిక పథకాలకు నిరీక్షిస్తూ కూర్చోలేము. బావులను త్రవ్వడానికి యంత్రాలు తెప్పించుకోవాలంటే చాలాకాలం పట్టవచ్చు.

(2-వ పేజీ చూడుడు)

గంజిరుచి మున్షీ కేం తెలుసు

గవర్నర్ అభిప్రాయం

కడప, మార్చి, 24 మద్రాసు గవర్నర్ శ్రీ ప్రకాశ్‌గారు యివాళ రాజంపేట తాలూకా క్షామపరిస్థితులను తెలుసుకొనేందుకు పర్యటించే సందర్భమున అనంతరాజుపేటగ్రామంలో గంజికేంద్రానికి వెళ్ళి గంజిరుచి చూచారు చాలా బాగున్నదని అంటూ మున్షీవాణ్ణి (కేంద్ర ప్రభుత్వ ఆహారమంత్రికి) దీనిరుచి ఏం తెలుస్తుంది పలెటూరివాణ్ణి గాబట్టి, నాకీ గంజి రుచిగానే ఉన్నది అని గవర్నరు గారన్నారు

కంచాలమ్మగండి ప్రాజెక్టు నిర్మాణం గురించి సరికొత్తగా యోచిస్తాం

రాయచోటి తాలూకాప్రజల విజ్ఞప్తులకు గవర్నరు శ్రీ శ్రీప్రకాశ్ గారి సమాధానం

[ఆంధ్రపత్రిక ప్రత్యేకవిలేఖరి]

తాడిపత్రి, మార్చి 24 : "కంచాలమ్మగండి ప్రాజెక్టు నిర్మాణంగురించి లోగడ ప్రభుత్వం యోచించియున్నారు. కాని అది ఆర్థికంగా ప్రయోజనకరంకాదని భావించడంవల్ల విరమించారు. ప్రస్తుత ఆపాధారణ పరిస్థితులదృష్ట్యా ఈవిషయమై సరికొత్తగా యోచిస్తారు." అని గవర్నరు శ్రీ ప్రకాశ్ గారు నిన్న రాయచోటి తాలూకా ప్రజలు ఈప్రాజెక్టు కావాలని పదేపదే కోరిన కోరికలకు సమాధానంగా తెలియజేశారు.

గవర్నరుగారు రాజంపేటతాలూకా పర్యటన ముగిం చుని నిన్న మధ్యాహ్నం 3 గం కడప చేరారు. అక్కడ్డుండి, వారిలో కొన్ని గ్రామాలు సందర్శించి, రుద్రవల్లెపాడులోని గంజి కేంద్రంతనిఖీ చేసి రాయచోటిచేరారు. ఈతాలూకా పరిస్థితులు కూడా రాజంపేట తాలూకాలోవలెనే వున్నాయి. ప్రతిచోటా నీటిఎద్దడీ, పనికరువూ ఇదే సమస్య. ప్రతిచోటా పని, పని. పనిఇదే ప్రజలకోరిక. కంచాలమ్మగండి ప్రాజెక్టు నిర్మాణానికి అనేక కోట్ల ఆదాయాన్ని ఉద్దాటిస్తూ అనేక చోట్ల ఆనకట్టలు నిర్మాణాలు చేశారు. రాయచోటి పంచాయతీబోర్డు అధ్యక్షుడు సభ్యులూ కూడా ఈరోజిక వెళ్లజేశారు. దానికి గవర్నరుగారు తొలుతే ఈదనూరించినట్లు సమాధానమిచ్చారు.

రాయచోటి ట్రావెలర్స్ బంగళాకు పక్క పెద్ద బహిరంగసభ జరిగింది. గవర్నరుగారు ఇల్లా ఉపన్యసించారు : "నాకు అందచేసిన విజ్ఞప్తులలో నన్నుగురించి మీరు నుడివిన ఆదరవాక్యాలకు కృతజ్ఞుడను. వాస్తవానికి మీరు ఇంతయిబ్బందిపడి, ఇంత ఖర్చుపెట్టి ఈ సన్నాహాలుచేసి నాకు స్వాగతపత్రాలు సమర్పింపవలసిన అవసరంలేదు. నేను మీలో ఒకడనే అని మీరెదియత్నో అన్నారు. కనుక నేను వస్తున్నానంటే ఈ ప్రత్యేక ఏర్పాట్లేవీ అవసరంలేదు. అయినా యీ ఏర్పాట్లన్నీ చేశారంటే దానివల్ల మీకు నాయందుగల ఆదరం చెల్లడి అవుతోంది. అందుకు నాకృతజ్ఞత తెలుపుతున్నాను.

నేను ఈ ఉదయంనుంచి కడపజిల్లాలో పర్యటిస్తున్నాను. ఎక్కడికి వెళ్లినా ఒక్కటేమాట వినిపిస్తున్నది. ఆదేమిటంటే 'మాకు యొక్కువ నీరు కావాలి' అని.

తర్వాత గవర్నరుగారు ఈ జిల్లా ప్రస్తుత స్థితిగతులలో వ్యక్తుల ప్రాధాన్యం పక్కాబడిన్తూ, ప్రజల సహకారంతో కష్టాలు బాపుకొనేందుకూ, ప్రజలకు శాశ్వతోపయోగం కలిగిందుకొనేందుకూ యెంతో సాధించవచ్చునన్నారు.

రాయచోటిలో గవర్నరుగారు, ప్రధాన మంత్రి నెహ్రూ రాయలసీమ సహాయార్థం యిచ్చిన యా. 25,000/- లతో జ. దుర్గాబాయిగారు ఏర్పాటు చేసిన స్త్రీల సంక్షేమ కేంద్రానికి ప్రారంభోత్సవం జరిపారు. ప్రభుత్వం ఉచితంగా పంచిపెడుతున్న గంజి ఆధారంగా జీవిస్తున్న అనాథులైన స్త్రీలకు ఇక్కడ వారికైనా సంపాదించుకొనేందుకు వీలుగా శిక్షణ ఇస్తారు. శిక్షణ అయిపోయిన తర్వాత వారిని పంపివేస్తారు. సిమ్మట ఆ స్త్రీలకు సాధనసామగ్రి యిచ్చి, దానితో వారు తయారుచేసే వస్తువుల అమ్మకానికి ఈ కేంద్రంవారు యేర్పాట్లు చేస్తారు. వారికి నేత, కుట్టు మొదలైన పనులు నేర్పుతారు. ఈ కేంద్రాలను స్త్రీలసంక్షేమశాఖవారునిర్వహిస్తారు.

సుగాలీస్త్రీల నృత్యం

రాయచోటికి వళ్ళే దారిలో నీలకాంతిరావు పేటవద్ద, రోడ్డుప్రక్కన కొందరు సుగాలీస్త్రీలుచేరి జానపద నృత్యం చేయడం ప్రారంభించారు. గవర్నరుగారు రెండు నిమిషాలసేపు ఆ నృత్యంచూసి రూ. 5/-లు బహుమతి ఇచ్చారు. వారు అది చాలదని అర్థింపణచెప్పి, పుచ్చుకొన్నారు.

రాత్రి 9 గం. ప్రాంతాల గవర్నరుగారు కడప తిరిగివచ్చి రాత్రి బయలుదేరారు.

దేశంలో శాంతి భద్రతల స్థితి

కేంద్ర హోంశాఖ మంత్రి అభిప్రాయం

న్యూఢిల్లీ, మార్చి 28 : యూనియన్ రక్షణ వ్యవహారమంత్రి శ్రీ కైలాసనాథ్ కట్జూ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రస్తుతం కమ్యూనిస్టు దర్శలు కొంచెం మాటుమణిగినట్లు కనిపించినా కేంద్రరాష్ట్ర ప్రభుత్వము పరిస్థితులను ఒక కంటకనిపెట్టి వుండుట అవసరమని స్వాతంత్ర్యానికి అప్రమత్తత రక్షయనీ అన్నారు.

కమ్యూనిస్టు ఉపద్రవం గూర్చి చెపుతూ నయోజన ఓటింగు విధానంపై ప్రభ్యోండమైన ఎన్నికలను సర్వులకు స్వేచ్ఛ ఇచ్చి ప్రశాంతిగా నిర్వహించిందుకు ప్రపంచం మనలను ప్రశంసిస్తోందని దౌర్జన్యము హింసా విధానము లేకుండా ఎవరైనా వారి వారి సిద్ధాంతాలను ప్రచారం చేసుకోవచ్చని అన్నారు.

ముస్లిం లీగువారు ఎన్నికలలో భారతీయులకు ప్రతికూలమైన నినాదాలు ప్రచారం మలబారులో సాగించారని తెలియవచ్చినవార్తలవిషయమై అడగ్గా ఇండియా ప్రభుత్వం ఆ విషయమై వివరాలను కోరియున్నదని డా. ఖట్జూగారు చెప్పారు. కాంగ్రెసు సంస్థలో యేవిధమైన సరిదైన మార్పులకు తావులేకుండా చూడటమే పార్టీ ముఖ్యమైన యున్నదన్నారు.

తిరువాంకూరు కొచ్చిన లో హిందూ దేవాలయాలు ఎక్కువగా ధ్వంసం అవుతున్నాయనే సంగతి ఇండియా ప్రభుత్వానికి తెలుసునాయనే ప్రశ్నకు సమాధానంగా యిల్లా చెప్పారు. భారతదేశ మంతటిపైనా మాదృష్టి యుంటూనేఉంది. విస్తృత మందైనా అట్టి విధ్వంస కార్యములు పద్ధతిగా సాగించే ప్రయత్నం జరిగితే అట్టిదానిని తప్పక అణచితీరవలెను. అవిషయమును విచారణ చేయగలము.

డిటెన్యూల విడుదల

మద్రాసు, మార్చి 24: ఈ కింది డిటెన్యూల విడుదలకు మద్రాసు ప్రభుత్వం నేడు ఉత్తరువు ఇచ్చినది. పి. సుందరరామిరెడ్డి పురుషోత్తం సుందరయ్య, దాసరి నాగేశ్వర్రావు, కంభంపాటి సత్యనారాయణ (సీనియర్), దాట్ల సూర్యనారాయణరాజు, ఆర్. హెచ్. బాషన్ (మద్రాసు) గార్లు.

కేంద్రఎన్నికలసంఘకార్యవర్గ జాయంట్ తీర్మానం

రాష్ట్రనాయకులతో కాంగ్రెస్ అధ్యక్షునిచర్చలఅనంతరంనిర్ణయం

లేక్ మైదాన్, (కలకత్తా), మార్చి 24 : మద్రాసు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే విషయమై నిర్ణయాన్ని అధ్యక్షుడు పండిత నెహ్రూకే వదులుతూ కాంగ్రెస్ కార్యవర్గం, పార్లమెంటరీ బోర్డుల సంయుక్త సమావేశం నేడిక్కడ నిశ్చయించింది. పండిత నెహ్రూ మద్రాసునాయకులను కలుసుకుని, తగిన ఆదేశాలను ఇస్తారు.

కాంగ్రెసు కార్యదర్శి లాల్ బహదూర్ శాస్త్రిగారు ఈ విషయాన్ని పత్రికా విలేఖరులకు తెలియజేస్తూ ఈ విధంగా వివరించారు.

"మద్రాసు ఎసెంబ్లీ కాంగ్రెసుపార్టీ నాయకుని ఎన్నిక అనే ఒక విషయం మీదనే ఇప్పుడు నిర్ణయం చేయవలసి వున్నది. ఈ అంశంమీద అధ్యక్షునికి మార్గదర్శకంగా ఎటువంటి సూత్రాలను నిర్ణయించటానికి కార్యవర్గం గానీ, పార్లమెంటరీ బోర్డుకానీ పూనుకోలేదు. రాజగోపాలాచారిగారు నాయకత్వం వహించే ప్రస్తావనే రాలేదు."

నాయకుడు శ్రీసుబ్రహ్మణ్యం

కలకత్తా, మార్చి 28 : మద్రాసు ఎసెంబ్లీ కాంగ్రెసుపార్టీ సి. సుబ్రహ్మణ్యం (కోయంబత్తూర్) గారిని నాయకునిగా ఎన్నుకొనటానికి ఏకగ్రీవంగా నిశ్చయించినట్లు తెలుస్తున్నది. శ్రీ ఎ. బి. సి. సి. లోని దక్షిణాది సభ్యులుచాలా మంది దీనిని ధృవపరుస్తూ, ఈ నిశ్చయాన్ని పండితి నెహ్రూకు కూడా తెలియజేసినట్లు వెల్లడించారు.

రాజగోపాలాచారిని నాయకత్వం వహించేట్లు చేయటానికి జరిగిన ప్రయత్నాలేవీ ఫలించలేదు. అయితే ప్రభుత్వానికి ఆయన సహకారం ఎప్పుడూ ఉండగలదని మద్రాసు కాంగ్రెసు వారులకు హామీ ఇవ్వబడ్డది.

సుబ్రమణ్యంగారు నేటిరాత్రి విమానంలో మద్రాసుకు వెళ్లారు. పార్లమెంటు సభ్యులుగా ఉంటూ ఆయన కోయంబత్తూర్ నుంచి శాసన సభకు పోటీ చేసి ఎన్నిక అయినారు.

"రాజాజీ వస్తేనే బాగుంటుంది"

మన్నపట్నం, మార్చి 24: శ్రీ సుబ్రహ్మణ్యంగారు కలకత్తా నుంచి నేడుదయం వచ్చారు. ఆంధ్ర పత్రిక విలేఖరి వార్తి సందర్శించగా "రాష్ట్ర శాసన సభల కాంగ్రెసు పార్టీకి నాయకునిగా వివర్తి ఎన్నుకోవాలనే విషయం విచారణకు వచ్చినప్పుడు నన్ను గురించి కూడా ఆలోచించారు. అధిష్ఠానవర్గం చివరికి ఎలా నిర్ణయిస్తుందో ఏం చెప్పగలం? అయినా రాజాజీ నాయకత్వ భారాన్ని అంగీకరిస్తే ఎంతైనా బాగుంటుంది." అని అన్నారు.

కలకత్తా వెళ్ళిన రాష్ట్ర నాయకులు 26 వుదయం తిరిగి రాగలరని తెలుస్తున్నది.

ఈ 29 న అజాయిషీ ప్రభుత్వ రాజీనామా

ముఖ్యమంత్రి ప్రకటన

మదరాసు, మార్చి 24 : శ్రీ పి. ఎస్. కుమారస్వామిరాజాగారి అజమాయిషీ మంత్రివర్గం మార్చి 29 వ తేదీతో అంతమౌతుందని తెలుస్తోంది.

ముఖ్యమంత్రి శ్రీ రాజాగారు నేడు విలేఖరులతో మాటలాడుతూ ఈ నెల 29 వ తేదీన లెజిస్లేచర్ కాంగ్రెసుపార్టీ నాయకుని ఎన్నిక అవగానే శ్రీకుమారస్వామిరాజాగారి అజమాయిషీ మంత్రివర్గం గవర్నరుకు రాజీనామాలను అందజేస్తామని అన్నారు.

ఇదివరకు రాజీనామా ఇచ్చివున్నారుగదా దానిని గవర్నరు అంగీకరిస్తే చాలదా అవగా అయినా మరలకొత్తగా రాజీనామా దాఖలు చేయగలమని చెప్పారు.

ఫిబ్రవరి 8 వ తేదీన ఓడిపోయిన మంత్రుల రాజీనామాలను అంగీకరించి మిగిలినవారిని అజమాయిషీ ప్రభుత్వంగా వ్యవహరించవలెనని గవర్నరుకోరివున్నారు.

నూతనముగ ఎన్నుకోబడెడి కాంగ్రెసుపార్టీ నాయకుని ఆహ్వానించి వారు మంత్రివర్గం ఏర్పరచగలిగేవరకు ప్రస్తుతమున్నవారిని కార్యనిర్వహణ చేయవలసిందిగా గవర్నరు కోరవచ్చని అనుకుంటున్నారు.

"చరిత్ర పాఠాలు నేర్చుకుంటూ దూరదృష్టితోముందుకుపోవాలి"

అఖిలభారత కాంగ్రెస్ సంఘ సమావేశాన్ని ముగింపుచేస్తూ నెహ్రూ ఉద్బోధ

కలకత్తా, మార్చి 23: ఇక్కడ రెండు రోజులుగా జరుగుతున్న ఏ. ఐ. సి. సి సమావేశాన్ని కాంగ్రెసు అధ్యక్షుడు జవహర్లాల్ నెహ్రూ ఈ సాయంత్రం ముగింపుకు తెస్తూ, కాంగ్రెసు వాదులు తుంద్రకలహాలతో కాలక్షేపం చేయక తమ సర్వశక్తులను దేశాభివృద్ధికోసం వెచ్చించాలని హెచ్చరిక చేశారు.

పండిట్ నెహ్రూ ఇంకా ఇలా చెప్పారు:

"కాలం ప్రచండవేగంతో మారిపోతోంది. కైటి పరిస్థితులలో వచ్చే పరిణామాలనుబట్టి మానసిక ప్రవృత్తులను గూడా మార్చుకోగలిగితేనే ప్రపంచంలో మనం నిలువగలుగుతాం.

భారత జాతిని సంఘటిత పరచటం అన్నదే ప్రస్తుతం మన ముఖ్య కర్తవ్యం అని చెబుతూ, ఈ ఐక్యతకు హానికలిగించేది విద్వేషాన్ని దూరంగా నెట్టి పారవేయవలసిందేననీ, అట్టి దానికి ఆశ్రయం ఇవ్వటం ఆత్మవినాశం తెచ్చుకోవటమేననీ నెహ్రూ హెచ్చరిక చేశాడు. ఏ. ఐ. సి. సి. కార్యక్రమం ప్రస్తుతానికి ఇంతటితో పూర్తి అయింది. మనం అంతా విడిపోయేముందు, ఈ సమావేశంనుంచి ప్రజలకు యెట్టి సందేశం మీరు తీసుకొని వెళ్లదలిచిందీ ప్రస్తుత పరిస్థితులలో మీ విధి బాధ్యతలు యెట్టివిగా మీరు తలపోస్తున్నదీ నేను తెలుసుకోగోరుతున్నాను.

ఈ రెండు రోజులూ ఈ సభకు అధ్యక్షత వహించి ఇక్కడ నేను కూర్చున్నంతసేపూ నామనస్సులో, ఒక అనుమానం పీడిస్తూవచ్చింది. ఇక్కడ మనంచేసిన ఈ తీర్మానాలు నడిపిన ఈ కార్యక్రమం అంతా కేవలం వ్యర్థమైన ఆడంబరం మాత్రమేనా? లేక దీనికంతకు నిజంగా ఏదైనా ఫలితం ఉంటుందా? అన్నదేనా ఈసంశయం. అయితే ఈ ప్రశ్నకు సమాధానం ఎవ్వరం చెప్పలేము. ముందు ముందు కాలమే దీనికి జవాబుచెప్పాలి.

మన అదృష్టంవల్ల ఆనండి, కేవలం కాకతాళీయమైన సంఘటనే అనండి, ఒక చరిత్రాత్మకమైన యుగంలో మహాత్పరిణామాలకు సాక్షులం గా జన్మించే భాగ్యం మనతరం వారికి లభించింది. ఏ క్షణంలో ఏం జరుగుతుందో ఎవ్వరం ఊహించలేకుండా వున్నాం. ఇట్టి పరిస్థితులలో భారత ప్రభుత్వం పంచవర్ష ప్రణాళిక ఒకటి తయారుచేసింది. స్థితిగతులు ఎంతి మారుతున్నా ముందుకు కార్యక్రమం వేసుకోక తప్పదు. కాని ఈ విశ్లేషణ తర్వాత ఇండియా ఏమవుతుందో, ప్రపంచం ఎలా వుంటుందో ఎవరు చెప్పగలరు?

ఇట్టి పరిస్థితుల్లో ప్రజలూ కాంగ్రెసు వాదులూ ప్రపంచగతిని అవగాహన చేసుకొని అందుకు తగినట్టు ప్రవర్తించటం నేర్చుకోవాలి. చరిత్రనుబట్టి గుణపాఠాలు నేర్చుకుంటూ దూరదృష్టితో ముందుకుపోవాలి. ఈ వర్తమాన యుగంలోగూడా కొందరు 1925 వ సంవత్సరంనాటి మనోభావాలను ప్రవృత్తులను ప్రదర్శించటం చూస్తే నాకు ఆశ్చర్యం వేస్తున్నది. ఇది చాలా ప్రమాదకరమైన విపరీత ధోరణి మనస్సు స్తబ్ధమై మూసుముందగించినప్పుడు తప్పదోవన పడిపోవటం అనివార్యం కాంగ్రెసువాదులు యౌవనోద్వేగంతో అసంభవ కార్యాలను సాధించడానికి పూనుకోవాలి మనిషి అన్నతర్వాత పొరపాట్లుతప్పవు ప్రతిపార్టీ ఏళ్లో కొన్నితప్పులు చేస్తూనే వుంటుంది, కాన్నీ ఆ చేసినతప్పులు ఎలాంటివి అన్నది చాలా ముఖ్యం

కొన్ని కొన్ని పార్టీలు ఎన్ని తప్పులు చేసినా చివరికి సరియైన మార్గంలోకి తేలుతాయి, అని స్వభావతః ఆశావాదులయినవుండడమే దీనికి కారణం గాంధీజీ అంతటివాడుకూడా ఎన్నో పొరపాటు పనులు చేశాడు కాని చేసిన తప్పు వెంటనే గ్రహించగలిగిన విశేష జ్ఞాన శక్తి, తప్పుఒప్పుకొనే ధైర్యం ఆయనలో వున్నాయి. ఆయనలో స్వభావతః ఒకవిధమైన ఆర్జవంవుండేది. నాబోటి అల్పులు స్వల్పవిషయాలను గురించి గాంధీజీకంటే ఎక్కువశ్రద్ధ పట్టవచ్చు, కాని ప్రధానమైన విషయాలలో తిప్పోప్పులను విడమర్చి చూడగలశక్తి నాలాంటివారికి లేకపోవచ్చు. గాంధీజీవంటి మహాత్ముడు ఏ నూరు యుగాలకో కోటి యుగాలకోగాని భూమిమీద అవతరించడు. కాంగ్రెసువాదులమైన మనం మూలసూత్రాలను విడనాడకుండా వుండడమే లక్ష్యంగా పెట్టుకోవాలి.

మన జీవితాలు అనంతమైనవి కావు. ఈ జగత్తులో మనం నివసించే కొద్దిగోజులూ దేశ శ్రేయస్సుకోసం కృషి చేస్తూ మనజీవితాలను ధన్యం చేసుకుందాం."

దక్షిణాదిసభాపాత్రులకు ప్రస్తుతంస్వస్తిచెప్పివట్లే

కార్యవర్గంలోని ఆంధ్రుల ప్రకటన

లేక్ మైదాన్, (కలకత్తా), మార్చి 24 : దక్షిణాదిన భాషా రాష్ట్రాలను నిర్మించే అవకాశం కొంతికాలం వరకూ అణగారి పోయిందని ఖచ్చితంగా చెప్పవచ్చును."అని కాంగ్రెసు కార్యవర్గంలోని ఆంధ్ర సభ్యులు నేడు పి. టి. ఐ. విలేఖరితో మాట్లాడుతూ తెలియజేశారు.

కార్యవర్గం ఇక్కడ జరిపిన సమావేశాలలో ఆ ప్రస్తావన రాలేదని వారు తెలియజేశారు. త్వరలో అదనర్యకు వచ్చే అవకాశం ఉన్నదా అని అడిగ్గా లేదని వారుజవాబిచ్చారు.

మంత్రుల జీతాలపై నిర్ణయం కుదరలేదు

కార్యవర్గం నేడు రాష్ట్ర మంత్రుల నునిర్ణయించే విషయమై చర్చ జరిపిందే కాని ఏ నిర్ణయమూ చేయలేదని కార్యవర్గ సభ్యులొకరు నేడు పి. టి. ఐ. విలేఖరికి తెలియజేశారు.

"అన్ని తరగతుల రాష్ట్రాల మంత్రులకూ ఒకేరకమయిన జీతాలు ఉండటానికి కార్యవర్గంలో అధిక సంఖ్యాకులు ఇష్టపడలేదు. అందువల్ల నిర్ణయం వాయిదా పడ్డది. ఈ లోపుగా కాంగ్రెసు అధ్యక్షుడు వివిధ రాష్ట్ర కాంగ్రెసు సంఘాలనూ, రాష్ట్ర శాసన సభల కాంగ్రెసు పార్టీలనూ ఈ విషయమై సంప్రదిస్తారు" అని ఆయన తెలియజేశారు.

స్టేట్ కౌన్సిల్ ఎన్నికలు

28 నే వోట్ల లెక్కింపు

మదరాసు, మార్చి 24: రాజ్యపరిషత్‌కు 27 గురు సభ్యులను ఎన్నుకొనుటకు జరిగిన ఎన్నిక ఓట్ల లెక్కింపు పెయింట్ జార్జి కోటలోని అసెంబ్లీ భవనంలో 28వ తేదీఉదయం 9 గంటల నుండి 1 గంటవరకు మధ్యాహ్నం 2 నుండి 6 గంటలవరకు జరుగుతుందని రిటర్నింగ్ ఆఫీసరు ప్రకటించారు.

లెజిస్లేటివు కౌన్సిల్‌కు 24 గురిని ఎన్నుకొనుటకు జరిగిన ఎన్నిక ఓట్ల లెక్కింపు 29వ తేదీన అదేచోట అదే వేళల్లో జరుగుతుంది.

వస్త్రముల పంపిణీ కంట్రోలు

మదరాసు, మార్చి 24: వస్త్రముల పంపిణీపై కంట్రోలును రద్దుచేయుట గూర్చి రాష్ట్రప్రభుత్వం యోచిస్తూవుందని నేడు అసెంబ్లీలో సభానాయకుడు శ్రీ ఎ. బి. షెట్టిగారు ఆదివారం గ్రామముల స్టేటుమెంటు పై జరిగిన చర్చకు జవాబులిస్తూ వెల్లడించారు.

'పాకిస్థాన్‌ను తూర్పు పశ్చిమ రాజ్యాలుగా విభజించాలి'

పాక్ పార్లమెంట్‌కు తూర్పు బెంగాల్ ముస్లింలీగ్ సభ్యుని ప్రతిపాదన

కరాచి, మార్చి 20 : పాకిస్థాన్‌ను తూర్పు పాకిస్థాన్, పశ్చిమ పాకిస్థాన్ అని రెండు ఖండాలుగా విభజించాలని తూర్పు బెంగాల్ ముస్లింలీగు సభ్యులు ఒకరు పాకిస్థాన్ పార్లమెంటుకు ప్రతిపాదించారు. తూర్పు బెంగాల్‌ని ఒక రాష్ట్రపు స్థాయిలో ఉంచకుండా పశ్చిమ పాకిస్థాన్‌తో సమాన స్థాయిగల ఖండంగా చేయాలని ఆయన సూచించారు.

తూర్పుబెంగాల్ నుంచి ఎన్నికయిన షహబాదుల్ హక్ నేడు పాక్ పార్లమెంటు బడ్జెట్ సమావేశంలో ఈ సూచన చేశారు.

నేను సూచించినట్లుగా రెండు ఖండాలను ఏర్పాటు చేస్తే రాష్ట్రీయాభిమానాల వల్ల కలిగే చెడుగులను నివారించటమే కాక, ఉభయఖండాలనూ బలపరుస్తుంది. రాష్ట్రాలు అనేవి ఉన్నంతకాలం రాష్ట్రీయాభిమానం ఏదోవిధంగా ఉండకతప్పదు. అని ఆయన హెచ్చరించారు.

తూర్పు పాకిస్థాన్‌కు రక్షణవిషయంలో సంపూర్ణ స్వాతంత్ర్యం ఉండాలని మరికొందరు సభ్యులు ఉద్ఘాటించారు.

రిపబ్లిక్ అధ్యక్షపదవికికాంగ్రెస్ అభ్యర్థి డా॥ రాజేంద్రప్రసాద్

ఉపాధ్యక్షపదవికిడా॥ రాధాకృష్ణన్

పరోవరమైదానం, (కలకత్తా) మార్చి 24 రిపబ్లిక్ అధ్యక్షపదవికి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేయాల్సిందని డా॥ రాజేంద్రప్రసాద్‌నుకోరకాంగ్రెస్‌అధిష్ఠానవర్గంవారునిశ్చయించారు ఈవిధంగానే రిపబ్లిక్ ఉపాధ్యక్షపదవికి పోటీచేయాల్సిందనిడా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్‌నుకోర అధిష్ఠానవర్గం నిశ్చయించింది.

నేటిఉదయం కాంగ్రెసువర్కింగ్ కమిటీ కాంగ్రెసు పార్లమెంటరీబోర్డుల సంయుక్త సమావేశాంతమున కాంగ్రెసు కార్యదర్శి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిగారు పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ ఇలా అన్నారు. "రిపబ్లిక్ అధ్యక్ష ఉపాధ్యక్షుల ఎన్నిక విషయమై అధిష్ఠానవర్గంతాత చర్చించారు. నూతన అధ్యక్షుడుగా డా॥ రాజేంద్రప్రసాద్ ఎన్నిక కావాలని, ఈ ఉన్నతి పదవికి నిలవాల్సిందనీ డా॥ రాజేంద్ర ప్రసాద్‌ను ప్రార్థించాలని అధిష్ఠానవర్గంవారు అభిప్రాయపడ్డారు. ఉపాధ్యక్షుడుగా డా॥ రాధాకృష్ణన్ ఎన్నిక కావాలని అభిప్రాయపడ్డారు.

గంటల పంచాంగం

ఖర సం॥ ఫాల్గుణ బ॥ అమావాస్య
1952 సం॥ మార్చి 25 మంగళ వారం
సం॥ అమా రా 1-43వూభా ప 11-11
వర్జ్యం రా 8-12 ల 9-42 కు.

సందన సంవత్సర చైత్రమాసము
సు॥ ప్రథమ మార్చి 26 బుధవారం
బ॥ ప్రథమ రా 11-48 ఉ భా ప 9-42
వర్జ్యం రా 9-10 ల 10-42 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొవరించిన సరవని,
యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి పేయకుటకు
పరమదర్మచతుష్టయము సుంతెల్లన్. (మహాభారతము)

ఖర సం॥ ఫాల్గుణ బ॥ అమావాస్య
మంగళ వారం

కలకత్తా సమావేశం

కలకత్తాలో రెండు రోజుల పాటు జరిగిన అఖిల భారత కాంగ్రెస్ సంఘ సమావేశం జయప్రదంగా సమాప్తమైంది. దేశవ్యాప్తంగా వయోజన వోటింగు హక్కు ప్రాతిపదికపై బ్రహ్మాండమైన పరిణతిలో ప్రప్రథమంగా ఎన్నికలు జరిగి, మద్రాసు, కేరళ మొదలైన బహుకొద్ది రాష్ట్రాలలో తప్ప మిగతా అన్ని రాష్ట్రాలలోనూ, కేంద్రంలోనూ కాంగ్రెసుకే అఖండవిజయం చేకూరిన ఫలితంగా రానున్న ఐదేళ్లలోనూ దేశ పరిపాలనా బాధ్యతను జాతీయ సంస్థ అయిన కాంగ్రెసే నిర్వహించవలసి వున్నది. అందుచేత ఎన్నికల అనంతరం ఏర్పడిన వివిధ పరిస్థితుల పర్యాలోచనకే కలకత్తా సమావేశాన్ని ముఖ్యంగా ఉద్దేశించారు. వచ్చే ఐదు సంవత్సరాలలో కేంద్రంలోనూ, రాష్ట్రాలలోను ఏర్పడే కాంగ్రెస్ ప్రభుత్వాలు జాతీయాభ్యుదయానికై తయారై వున్న నిర్మాణ పథకాల ఆచరణలో గురుతరమైన బాధ్యతను నిర్వహించవలసి వచ్చేమాట వాస్తవం. ఈ కార్యక్రమ నిర్వహణంలో వివిధ ప్రభుత్వాలకూ ప్రజల సహకార సద్భావాలు ఎంతైనా అవసరం.

కాంగ్రెస్ సంఘాలు ప్రచండవేగంతో మారిపోతున్న కాల పరిస్థితులను గమనించి తమను తాము సంఘటిత పరచుకొని, జాతిని సంఘటితపరిచినప్పుడే ఈ సహకార సద్భావాలు లభ్యమయే అవకాశం వుంటుంది.

"ప్రజలతో కలసి మెలసి ఎక్కడైతే పనిచేస్తూవచ్చామో మొన్నటి ఎన్నికలలో కాంగ్రెసు ప్రతినిధులు అక్కడల్లా విజయం సాధించగలిగారు. ఎక్కడైతే కేవలం సభలు - సమావేశాలు జరపడంతో సంతృప్తిపడ్డామో అక్కడల్లా వారు ఓడిపోవడం జరిగింది. అందుచేత ప్రజలతో కలసిమెలసి పనిచేసి, వారి కష్టసుఖాలలో భాగస్వాములమై వ్యవహరించకపోతే వారివిశ్వాసానికి ఎన్నటికీ పాత్రులం కాము," అని ఏ. ఐ. సి. సి. సమావేశాన్ని ప్రారంభిస్తూ కాంగ్రెస్ అధ్యక్షుడు నెహ్రూ చేసినఉద్బోధగమనార్హమైనట్టిది.

అందరికీ రాజకీయ, సామాజిక, ఆర్థికాధికారాలను, స్వీయాభివృద్ధికి సమానావకాశాలనూ ప్రసాదించే సహకార సమన్వితశ్రేయోరాజ్యస్థాపన లక్ష్యానికి కాంగ్రెసుసంస్థను పునరంకితం చేయాలని బొంబాయి ప్రధాని బి. జి. ఖేర్ గారు ప్రతిపాదించిన తీర్మానం, ప్రజలతో అత్యంత సన్నిహితత్వాన్ని తిరిగి స్థాపించుకోడానికి కాంగ్రెస్ పునర్వ్యవస్థీకరణ విధానాన్ని నిర్దేశిస్తూ కార్యదర్శి లాల్ బహదూర్ శాస్త్రిగారు ప్రతిపాదించిన తీర్మానం సభారంభంలో కాంగ్రెసు అధ్యక్షుడు చేసిన ఉద్బోధకు అనుగుణంగానే వున్నవి.

ప్రస్తుతం ఎనిచేస్తున్న ప్రదేశ కాంగ్రెస్ సంఘాలను, జిల్లా కాంగ్రెస్ సంఘాలను ఎన్నికలలో చేకూరిన అనుభవం దృష్ట్యా పునర్నిర్మించడం అవసరమనీ, కాంగ్రెస్‌తో ప్రత్యక్ష సంబంధమేమీ లేకపోయి నప్పటికీ, ఎన్నికలలో కాంగ్రెస్ ప్రతినిధుల గెలుపుకై పనిచేసినవారి సందరిని విశాల ప్రాతిపదికపై ఆయా ప్రాంతాలలో ఎడ్‌హాక్ సంఘాలుగా ఏర్పరచాలనీ, ఇప్పుడున్నట్లు తాలూకా కాంగ్రెస్‌సంఘాల స్థానే ఎన్నికలలో నిర్ణయించిన నియోజకవర్గాల వారీగా మాండలిక సంఘాలు ఏర్పడాలనీ, ఒక్కొక్క మండలంలో 30 గ్రామాలకుమించి వుండకూడదనీ, పావలా సభ్యత్వాన్ని పునరుద్ధరించాలనీ చేసిన నిర్ణయాలు ఆచరణలో సత్ఫలితాలకు దారితీయగలవనే భావించవచ్చు.

కాంగ్రెస్ సంఘాలలో ప్రత్యేక వర్గాలేవీ వుండరాదనీ, ఆయా రాష్ట్రాలలో ఏనిచేసే కాంగ్రెస్ ప్రభుత్వాలపై ప్రదేశ కాంగ్రెసు సంఘాలు అవిశ్వాస తీర్మానాలను - వేటినీ చేయరాదని, ఏవైనా కష్టనిష్ఠురాలు వుంటే వాటిని కేంద్ర పార్లమెంటరీ బోర్డుకు, అధిష్ఠాన వర్గానికీ మాత్రమే నివేదించుకోవాలనీ ఆదేశించడం సముచిత నిర్ణయమే అనిపించుకుంటుంది. ఏ. ఐ. సి. సి. ఆమోదించిన పునర్నిర్మాణ తీర్మానం కాంగ్రెసు కార్యకలాపాలను ఆమోదించే అభిమానులందరూ సంస్థలోచేరి సహాయపడడానికి ఉపయోగపడితీరుతుంది.

కాంగ్రెసు నిర్మాణ కార్యక్రమాన్ని విధానాలను ప్రజలలో విరివిగా ప్రచారం చేయడానికీ తమ వ్యవధిని పూర్తిగా వినియోగించి పనిచేసే 'హోల్ టైమ్ వర్కర్లు' వేతనాలపై నియోగించడం అవసరమని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఇటీవల చిత్తూరు సమావేశంలో చేసిన సిఫార్సును కలకత్తా సమావేశం ఆమోదించడం హర్షించదగిన విషయం. కేవలం స్వీయ శక్తి పరిశీలనకై జరిగిన కలకత్తా సమావేశ తీర్మానాలు ఆచరణలో ఎంత వరకు సత్ఫలితాలకు దారితీస్తవన్నది, ఇకముందు కాంగ్రెస్ సంఘాలు స్వస్వరూప జ్ఞానంతోనూ, చిత్తశుద్ధితోనూ సుశిక్షితులై వ్యవహరించడంపై ఎక్కువగా ఆధారపడి వుంటుంది.

రాయలసీమ క్షామ నివారణకు సహాయం

విజయవాడ, మార్చి 21: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసువారు నియమించిన రాయలసీమ క్షామనివారణ సంఘం (కృష్ణా జిల్లాశాఖ) చేసిన వసూళ్లు: కుమ్మరూరు గ్రామస్థులు - 50 బస్తాల ధాన్యం, 15 బళ్ళగడ్డి; మహాత్మాగాంధీబొడ్డు హైస్కూలు, ఘంటసాల, విద్యార్థులు వసూలు చేసినది — రూ 313-8-3, 1 బస్తాబియ్యం; కలవపాముల గ్రామస్థులు—30 బస్తాలధాన్యం, 10 బళ్ల గడ్డి; గోగినేని సోదరులు, మానికొండ—రూ 500, 50 బస్తాలధాన్యం 10 బళ్ళ గడ్డి; యలమంచిలి వెంకటరత్నం బోర్డు హైస్కూలు విద్యార్థులు, మేడూరు—రూ 127-3-0 శ్రీవాసిరెడ్డి వీరవర ప్రసాద్, వీరుళ్ళపాడు—116/-; శ్రీకోనేరు రామలింగయ్య, పటమట—రూ 100; జనాబ్ అబ్దుల్ ఘనీ—రూ 10, మేడూరు గ్రామస్థులు—రూ 198/-, 71 బస్తాల ధాన్యం, 16 జొన్నల గడ్డి.

రాయలసీమలో గవర్నరు పర్యటన

(1-వ పేజీ తరువాయి)

బావులు త్రివ్వడానికి, రాతిమయమైన ప్రదేశంలో నీరు లభింప జేయడానికి జిల్లా అధికారులు కృషి చేస్తున్నారు. మనకు మనమిప్పుడే బావులు త్రివ్వడానికి పూనుకొంటే, చేయడానికి పని దొరికినట్లవుతుంది. నీరు లభించినట్లవుతుంది. ఈ విషయంలో మీరు ప్రానికాధికారులతో సంప్రదించి, నీటి కొటక నివారణకో పాయాన్ని నిర్ణయించుకోవడం మంచిది.

క్షామనివారణ పనులు ప్రారంభించడంలో ఆలస్యమౌతున్నదన్న ఫిర్యాదులు వస్తున్నాయి. ప్రజలుగూడా ప్రభుత్వంతో సహకరించినట్లయితే ఆట్టే ఆలస్యం లేకుండా పనులు జరుగుతాయి. స్వరాజ్యంలో మనకు మనం సహాయం చేసుకోవడమే మనధర్మం."

ట్రావెలర్స్ బంగళాలో జరిగిన సమావేశం సందర్భంలో, రాజంపేట రైతు సంఘం తరఫున ఎ. చెంగలరెడ్డిగారు తాలూకాలో నీటి కరవువల్ల నారింజ తోటలు దెబ్బతిన్నాయనీ, యింతవరకూ మామూలు 314 ఎకరాలలోని నారింజచెట్లు కొట్టివేయబడినవనీ, గవర్నరుగారికి విన్నవించారు. ఈ ప్రాంతమంతటికీ 20 గంజికేంద్రాలు మాత్రమే ఉన్నవనీ, నెలక్రితం మరో 17 మంజూరు అయినట్లు తెలియవచ్చినదిగాని అవియింకా యేర్పాటు చేయబడలేదనీ, ప్రతి గ్రామంలోను, కనీసం ఒక చౌక ధాన్యండిపో, ఒక గంజికేంద్రం యేర్పాటు చేయడం అవసరమని గవర్నరుగారికి నివేదించారు.

"మెలోతక్కువ వర్షకురులభించేట్లుగా సబ్సిడీ యివ్వాలి. గడ్డివిక్రయ దుకాణాలుగూడా పెట్టాలి. బావులు, చెరువులు, కాలువలు మొదలైన వాటిని లోతుగా త్రివ్వించడం ప్రారంభించాలి. బావులను లోతుగా త్రివ్వకోగలగడానికి అవసరమైన అప్పులు మంజూరు చేయాలి. జీవనభృతి ఋణాలిప్పించాలి. ఋణాల పద్దుక్రింద కనీసం 15 లక్షల రూ. లైనా యీ తాలూకాకు యిప్పించాలి."

"గొట్టంబావులు నిర్మించాలి" అని గవర్నరుగారిని అర్థించారు. బాదినగడ్డ ప్రాజెక్టు పూర్తి అయినట్లయితే 2 లక్షల ఎకరాలు సాగవుతుందని గూడా తెలియజేశారు.

బావులు లోతుగా త్రివ్వించేపని ప్రారంభ మైందని, బావులు త్రివ్వే రెండు యంత్రాలను మద్రాసునుంచి తెప్పించేందుకు ఆర్డరివ్వడ మైందని, ట్రావెలర్స్ బంగళా సమావేశంలో అధికారులు వెల్లడించారు.

అతిరాల మడుగు బాగు చేయించాలి. యిది బాగుచేసినట్లయితే, మంచినీటి కరువు తీరడమేగాక 600 ఎకరాలభూమి సాగవుతుందనిగవర్నరుగారికి విన్నవించారు.

ఈ ప్రాంతంలో సాలీనా సగటున 42 దుక్కులవర్షం కురుస్తుంది. కానికనుచివ వంద సంవత్సరాలుగా యించుమించు ఎడతెగని అనావృష్టి దోషమే యీ ప్రాంతాన్ని పీడిస్తోంది.

బాదినగడ్డ ప్రాజెక్టు

రాజంపేట తాలూకా క్షామ నివారణ కమిటీ తరఫున కమ్యూనిస్టు ఎం. ఎల్. ఎ. పి. నరసింహారెడ్డిగారు గవర్నరుగారిని దర్శించి, రాజంపేట తాలూకాను వెంటనే క్షామ పీడిత ప్రాంతంగా ప్రకటించాలని, బాదినగడ్డ ప్రాజెక్టుపని ప్రారంభించాలని, బావులు త్రివ్వడానికి రెండు యంత్రాలు, నిర్ల సరఫరా చేయడానికి రెండు లారీలు తెప్పించాలని యెవ్విధమైన నిర్బంధాలు లేకుండా పూర్తిగా శిస్తు రెమిషన్ యిప్పించాలని, అర్థించారు. చేనేతవారికి గుంటూరు జిల్లాలో యిచ్చినట్లుగానే తెలా 1 రూ. ఉచితంగా యిప్పించాలని, అప్పులపై మారిటోరియం ప్రకటించాలని, తాలూకాలో కనీసం 100 గంజి కేంద్రాలైనా యేర్పాటు చేయాలని, విద్యార్థులకు బడిజీతాలు మాఫీ చేయించాలని, రాజంపేటలో ఒక అగ్నిమాపకదళాన్ని పెట్టాలని గూడా నరసింహారెడ్డిగారు కోరారు.

సూలుధరలు తగ్గించాలి

పుట్టపవారిపల్లి చేనేత సంఘం తరఫున గవర్నరుగారికి ఒక విజ్ఞాపన సమర్పింపబడింది. "చేనేతవారు సూలు కొనుక్కోగలస్థితిలో లేరు. కాబట్టి సూలుధరలు తగ్గించాలని అవిజ్ఞాపనలో కోరారు. రాజంపేట పంచాయితీ బోర్డు అధ్యక్షులు చెంగలరెడ్డిగారు గవర్నరుగారికి ఒక విజ్ఞాపన సమర్పిస్తూ "ప్రజలకు శాశ్వతప్రయోజనాన్ని సమకూర్చే, దీర్ఘకాలిక ప్రాజెక్టులకు ప్రారంభించాలని" అర్థించారు.

రాజంపేటలో 12 వేల జనాభా ఉన్నప్పటికీ, నీళ్లున్న బావులు చాలా తక్కువగా కొన్నిఎండి పోయినవనీ గూడా యీయన తెలియజేశారు.

కడప తాలూకా క్షామనివారణ కమిటీ ఉపాధ్యక్షుడు యం. వెంకటసుబ్బయ్యగారు గవర్నరుగారికి విజ్ఞాపన సమర్పించారు. అందులో యీ అభ్యర్థనలున్నవి.

"కడపజిల్లాను క్షామ ప్రాంతమని ప్రకటించాలి. తుమ్మలేరు ఫీడర్కా, ఖాజీపేట చింతకొమ్మదిన్నె, మల్లేరు ఫీడర్కాలలో మైనరు ఇరిగేషన్ పనులు ప్రారంభించాలి. అన్ని గ్రామాలలోనూ గంజికేంద్రాలు పెట్టాలి. క్షామనివారణ పనులను కంట్రాక్టర్లకు ఒప్పగించకుండా, ప్రభుత్వమే నిర్వహించాలి. భూమి లేని కార్మికులకు జాయింటు పట్టాదార్లకు జీవనభృతి ఋణాలివ్వాలి. ప్రాజెక్టులను అమలు జరపడంలో ఆలస్యం లేకుండా చేయాలి. శిస్తులు వెస్సులు పూర్తిగా రెమిషను యిప్పించాలి. విద్యార్థులకు బడిజీతాలు లేకుండా చేయాలి."

గ్రామాలలో పర్యటన

గవర్నరుగారు వారి పరివారము, తాలూకా గ్రామాలలో క్షామపరిస్థితులను తెలుసుకోవడానికి ట్రావెలర్స్ బంగళానుండి కారులో బయలుదేరారు. ఊటుకూరు గ్రామం వెళుతూ లోవగిరిపల్లెవద్ద రోడ్డుప్రక్కన ఉన్న మోటబావి కన్పించగానే, గవర్నరుగారు కారుఆపించి దిగివెళ్లి బావిని తనిఖీ చేశారు. ఆబావినీరు ఎలా ఉపయోగించుకొంటున్నారో తెలుసుకోవాలనే కుతూహలంతో గవర్నరుగారు అక్కడివారిని చాలా ప్రశ్నలు అడిగారు. ఆబావిని చాలామంది కలసి ఉమ్మడిగా ఉపయోగించుకొంటున్నారని, యితరుల కెవరికైనా నీళ్లు అవసరమైతే తోడుకొని పోనిస్తున్నారని గవర్నరుగారికి చెప్పారు. ఈసహకార భావాన్ని గవర్నరుగారు హర్షించారు. అక్కడినుంచి ఊటుకూరు గ్రామం వెళ్లారు. ఈగ్రామం రాజంపేటకు నాలుగుమైళ్ల దూరంలో ఉన్నది. బావులు త్రివ్వించుకోవడానికి బావికి 200/- చొప్పున ఋణాలిప్పించాలని, గ్రామస్థులు మనవిచేసుకొన్నారు. గవర్నమెంటు దుకాణాలలో అమ్మే ధాన్యంకంటే, యితర చోట్ల దొరకేధాన్యమే చౌకగా ఉన్నదని గూడా చెప్పారు.

బావులు త్రివ్వుకోడానికి పవర్ డ్రిల్స్ యిప్పించమని అడిగగా దాని వల్ల ప్రయోజన మేమిటి అని గవర్నర్ గారు ప్రశ్నించారు. కొద్దిమంది సహాయంతో అందరికీ నీరు లభింపచేసేటన్ని బావులు త్రివ్వుకోవచ్చునని చెప్పారు. ఈ విషయమై ఆలోచించి తగుయేర్పాటు చేయగలమని గవర్నరుగారు చెప్పారు.

అంతిట గవర్నరుగారు వారి పరివారము ఊటుకూరునుండి బయలుదేరి పుల్లంపేట పట్టణానికి వెళ్లారు. అక్కడ రైలు ఆగకోటోట బుక్కింగ్ ఆఫీసు పెట్టించి వ్యాపారాభివృద్ధికి సహాయం చేయాలని, గ్రామస్థులు కోరారు. పంచాయితీ బోర్డు అధ్యక్షుడు టి. రామకృష్ణా రెడ్డిగారు పుల్లంగిఏరు ఆవకట్టును వెంటనే పునర్నిర్మించాలని అడిగారు. ఈయేరులో యెడతెగకుండా నీరుంటుంది. 1946 లో వచ్చిన వరదలవల్ల ఆనకట్ట కొట్టుకొని పోయింది. యేటి నడక మార్గంగూడా మారిపోయింది. ప్రాంతానికి సాగుకుపయోగపడడమేగాకుండా మంచినీటికి కొరతగూడా నివారిస్తుంది. ఈపట్టణం పక్కనుంచియేరు ప్రవహిస్తుంది" అనిగూడా గవర్నరుగారికి ఎరుకపర్చారు. కొలువు త్రివ్వకం పని యిదివరకే మంజూరు చేయబడిందని జిల్లా కలెక్టరుగారు వెల్లడించారు.

ఈ పట్టణ చేనేత పారిశ్రామికులు గవర్నరు గారిని కలుసుకొని తమ యిక్కట్లు చెప్పుకొన్నారు.

ఇటీవల ధరలు పడిపోవడం మూలంగా చేనేత పరిశ్రమకు దెబ్బతగిలిందని, నూలుధర తగ్గించి తమకు సహాయపడాలని విన్నవించారు. పుల్లంపేట చిన్న ఓరంపూడి రోడ్డుపనులను క్షామనివారణ కార్యక్రమం క్రింద మొదలు పెట్టాలని యీ రెండు గ్రామాలకు ముఖ్యదూరం 13 మైళ్లు మాత్రమేనని గ్రామస్థులు కోరారు. ఆహారధాన్యాలు కొనవలసినన్ని దొరకుతున్నవికొని, కొనుక్కోగల తాహతుమాత్రం ప్రజలకు లేకుండా పోతుందనీ, ధాన్యం కొనుక్కోగలిగేందుకు కూలీ నాలీ లభించే పనులు కల్పించటం అవసరమని తెలియజేశారు.

పుల్లంపేటనుంచి, గవర్నరుగారు వారి బృందము, పేరేవరం యిలాకా అనంతింపల్లి గ్రామానికి వెళ్లారు. గ్రామంలో ప్రవేశించడం తడవుగానే, గవర్నరుగారు ప్రధానపరిశీలన గ్రామకరణం గారి యింటికివెళ్లి గ్రామంలో మంచినీళ్లు దొరకుతున్నాయా అని అడిగారు. ఇటీవలే ఒకబావి త్రివ్వించబడినదనీ, అందులోనైనా ఆట్టే నీళ్లు దొరకడం లేదనిచెప్పారు. అనంతింపలినుండి చిన్న ఓరంపాడు గ్రామానికి బయలుదేరిపోతూ గవర్నరుగారు వారి బృందము, కొంతిసేపు రెడ్డిపల్లి చెర్వు గట్టుదగ్గర ఆగారు. క్షామనివారణ కార్యక్రమంక్రింద ఈ చెర్వు గర్భాన్ని లోతుచేయడం పనియివాళే ప్రారంభ మైంది. ఫ్రెవేటు కంట్రాక్టర్లు యీ పని నిర్వహిస్తున్నారు.

"ఇలాంటి మరమ్మతు పనులను ఇకనుంచీ ప్రభుత్వమే, కొంతిమంది సూపర్వైజర్లను నియమించి, నిర్వహించుటకు, కూలీలకు ప్రభుత్వాధికారుల ద్వారానే కూలిడబ్బు యిప్పించుటకు ఉత్తర్వులు జారీచేయబడినవని" యిక్కడ అధికారిత్వా వెల్లడించబడినది.

ఈపై ఉత్తర్వుల ప్రకారం వ్యవహారం జరిపించవలసిందిగా డివిజనల్ ఇంజనీరు సి. పి. మాధవరావుగారిని కోరడమైనదిగూడా. ప్రస్తుతం, యిక్కడ మగకూలీకి రోజు 1-కి 2/-ఆడకూలీకి 1-4-0 యిస్తున్నారు. ఇక్కడ సాగుతున్న పని విషయం, మాధవరావుగారు గవర్నరుగారికి తెలిపిన ఉన్నతోద్యోగులకు విశదపరచారు.

ఈ జిల్లాలో 8 ఏండ్లకో 10 ఏండ్లకో ఒకసారి మాత్రమే రోడ్డు మరమ్మతు పనులు జరుగుతాయట. ఈ మరమ్మతు పనులవల్ల మైలుకు 10 వేల రూ.లు ఖర్చవుతుందని అంచనా. రెడ్డిపల్లి చెర్వుకట్ట 3 ఫర్లాంగుల పొడుగు వున్నది.

కలరా ఉధృతం

గవర్నరుగారు వారి పరివారము, చిన్న ఓరపాడురాగానే, (యీ గ్రామం రాజంపేటకు 14 మైళ్ళలో ఉన్నది) గ్రామస్థులు "యీ ఊళ్ళో కలరా ఉధృతంగా వున్నదని ఇప్పటికే 31 మందిని పాట్టన బెట్టుకొన్నది. చనిపోయినవారిలో చాలా మంది, కరవువల్ల ఘోరంగా దెబ్బతిన్న హరిజనులు" అని గవర్నరుగారికి తెలియజేశారు.

"గ్రామంలో యింకో గంజికేంద్రాన్ని పెట్టాలని, భూములులేని బీదవారికి ఋణాలు మంజూరు చేయాలని, బాదినగడ్డ ప్రాజెక్టు మొదలు పెట్టాలని విన్నవించుకొన్నారు.

ఈ ప్రాంతంలో బావుల త్రివ్వకం విషయమై యిదివరకే ఉత్తర్వులు జారీయైనట్లు గవర్నరుగారికి ఎరుక పర్చారు.

ఒక్క యీ గ్రామంలోనేకాదు చుట్టుప్రక్కల 10 మైళ్ళ దూరంలో ఉన్న పెరుమాళ్ళపల్లి, కొర్లపల్లి మూలవాడి గ్రామాలలోగూడా కలరా తీవ్రంగాఉన్నట్లు కొర్లపల్లిమూలవాడలో 30 మంది మరణించినట్లు విచారించగా తెలిసింది. రోడ్డుప్రక్కన ప్రభుత్వంవారు త్రివ్వించిన బావిని గవర్నరుగారు తనిఖీచేశారు. అక్కడినుండి గ్రామంమీదుగానే రాక సందర్భంలో, గౌరవసూచకంగా మూసివేసినట్లు తెలియవచ్చింది.

ఆ దుకాణం యజమానియింటికి వెళ్ళి మంచినీళ్ళు దొరుకుతున్నాయా మీ జీవితం ఎలా సాగుతూంది అని పరామర్శించారు. ఆ గ్రామంలో ఇంకోచోట మేదరిఇలు చూచారు. పనిదొరకనందున ఆ మేదరి సకుటుంబంగా నెల్లూరుకు వలసపోయాడని తెలియవచ్చింది. ఈ ప్రాంతంలో బుట్టలకు తట్టలకు కొవలసినంతి గిరాకీ వుండి పనిలభించే అవకాశముఉండగా యీ మేదరి ఎందుకు వలసవెళ్ళాడా అని జిల్లాకలెక్టరుగారు ఆశ్చర్యం వల్లడించారు. కరువుపరిస్థితుల మూలంగా ప్రజలకు కొనుగోలుశక్తి పూర్తిగా పోయిందనీ, అందువల్లనే ఈ గ్రామం నుంచి మేదరులు తలసవెళ్ళిపోయారని గ్రామస్థులు విశదపరచారు. గవర్నరుగారు ఆ గ్రామంలో ఒకరి స్వంతబావి చూచారు. ఆ బావిని లోతుగా త్రివ్వించడం వెంటనే ప్రారంభమవుతుందని యిందునిమిత్తం తిరుపతి, స్వీల్డాగుకు ఉత్తర్వు చేయడమైందని అధికారులు చెప్పారు. గవర్నరుగారు కారులో ఎక్కడానికి పడుతుండగా, కొంతిమంది గ్రామస్థులు వారి పాదాలకు అడ్డంపడి సాష్టాంగప్రణామం చేసి, ఏదైనా పని చూపించండి" అని బ్రతిమాలారు. గవర్నరుగారు యీదృశ్యం చూచి చాలా జాలిపడి, యీ బాధిని లోతుగా త్రివ్వించడం యివాళే మొదలు పెట్టి వీరికి పని కల్పించగూడదా అని అక్కడఉన్న అధికారులను అడిగారు.

ఈప్రాంతంలో భూమిలేని కార్మికుల, మేదరుల, హరిజనులస్థితి దుర్భరంగా ఉన్నవి. వారికెదో విధంగా తక్షణసహాయం కల్పించడం అవసరం. కొర్లకుంటుచెరువు పని మంజూరై 20 యేండ్లయినప్పటికీ యీనాటి వరకూ పనిమాత్రం ప్రారంభంకాలేదని గ్రామస్థులు చెప్పుకొన్నారు. ఈ విషయమై ఆలోచించి తగుసహాయం చేస్తానని గవర్నరుగారు వాగ్దానంచేశారు.

చిన్నజరంపాడు గ్రామం నుంచి బయలుదేరి గవర్నరుగారు వారిబృందము అనంతరాజుపేటగ్రామం వచ్చి, అక్కడో గంజికేంద్రాన్ని తనిఖీచేసి గంజి రుచిచూచారు. ఈ గంజికేంద్రంలో రోజూ 250 మందికి గంజి పోస్తున్నారు. ఒక శేరు గంజి 15 మందికి పోస్తున్నారట.

పశువులకు మేత దొరకడంలేదని గ్రామస్థులు చెప్పుకోగా, సమీపాన ఉన్న కోడూరు రిజర్వు అడివిలో నుంచి మేత తెచ్చుకోగల అవకాశం లభించేట్లు చేస్తామని గవర్నరుగారు వాగ్దానం చేశారు. ప్రస్తుతం యిక్కడి ప్రబలు చాలా దూరాన ఉన్న పాలపల్లి రేంజినుంచి మేత తెచ్చుకొంటున్నారు. ఇక్కడ గూడా ప్రజలు, గవర్నరుగారి పాదాల మీదపడి యేదైనా పని చూపించండని బ్రతిమాలారు. ఈ దృశ్యం హృదయవిదారకంగా ఉన్నది.

ఇక్కడినుంచి, యీ తాలూకాలో తమ పర్యటన కార్యక్రమంలోని ఆఖరు గ్రామమైన కోడూరు పండ్ల పరిశోధన కేంద్రానికి గవర్నరుగారు వెళ్లారు. ఇది రాజంపేటకు 22 మైళ్ళ దూరంలో ఉన్నది. ఇక్కడికి గవర్నరుగారు వారి పరివారము వచ్చే సరికి ఉదయం 10-3 గం॥ లైంది. తోట సూపరింటెండెంటుగారు గవర్నరుగారికి తోట నలుమూలలా కారులోనే త్రిప్పి చూపించారు. ఇక్కడ గవర్నరుగారికి వారివెంట వచ్చిన వారికి పండ్లరసం, పండ్లు యిచ్చారు. బైయో కెమిస్టు డా॥ ఆర్. రామమూర్తిరెడ్డి, పండ్లు చెడిపోకుండా నిల్వచేసే విషయంలో పరిశోధనలు జరిపే నిమిత్తం యిక్కడ ఫ్యాక్టరీ కట్టించడానికి ప్రభుత్వం లక్ష రూ.లు మంజూరు చేసినట్లు తెలియజేశారు.

గవర్నరువారి పరివారము ఉదయం 11-30 గం॥ లకు రాజంపేట రైలు స్టేషనుకువచ్చి స్పెషల్ రైలులో మధ్యాహ్నం 2 గంటలకు కడపకు బయలుదేరారు. మిత్తిమీద రాజంపేట తాలూకాలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయనడంలో సందేహం లేదు. ప్రజల మనస్థైర్యంగూడ చలించింది. అసహాయ స్థితిలో పడి అన్యసహాయం కోసమై అర్రులు చాచుతున్నారు. గవర్నరు పర్యటన ఫలితంగా క్షామ నివారణ పనులు త్వరలో ప్రారంభ మౌతాయని ఆశించవచ్చు.

రాయలసీమ జిల్లాలో రైతు సంఘ ప్రతినిధుల పర్యటన

ముఖ్యమంత్రికి రేపు మెమోరాండం సమర్పించే సూచన

మద్రాసు, మార్చి 14: ఆంధ్ర రాష్ట్ర రైతు సంఘం రాయలసీమ క్షామ నివారణకై నియమించిన శ్రీకడియాల గోపాలరావు (యం. పి.) సంఘాధ్యక్షులు, వై. వి. కృష్ణరావు, సంఘ సహాయకార్యదర్శి, వావిలాల గోపాలకృష్ణయ్య యం. యల్. ఏ గార్లు గల కమిటీ చిత్తూరు అనంతపురం కడపజిల్లాలల్లో 18 తాలూకాలల్లోని నూరు గ్రామాల పరిస్థితులను పరిశీలన చేసి ప్రజల పరిస్థితులను, ఇబ్బందులను ప్రజలకు కావలసిన సహాయ స్వభావాన్ని తెలుసుకొని నిన్నయిక్కడికి వచ్చారు. వీటినన్నింటిని మెమొరాండం రూపంలో రేపు ముఖ్యమంత్రికి అందచేయబోతున్నట్లు తెలుస్తున్నది.

కాంగ్రెసు మహాసభ

ఒరిస్సాలో జరిగే అవకాశం

కళింగైదానం, మార్చి 24: ఈసారి కాంగ్రెసు మహాసభ ఒరిస్సాలో వచ్చే నవంబర్ లోనో, డిశంబరులోనో, జరుగుతుందని కాంగ్రెసు కార్యవర్గం నేడు నిశ్చయించింది.

హైదరాబాదు కాంగ్రెసుసంఘం ఈసారి ఏ. ఐ. సి. సి. సమావేశాన్ని హైదరాబాదులో జరుపవలసిందిగా ఆహ్వానించింది. ఈ ఆహ్వానాన్ని కార్యవర్గం ఆమోదించింది.

కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నిక ఈ సంవత్సరం అక్టోబరు నెల చివరి రోజులో జరగవచ్చునని కాంగ్రెసు కార్యదర్శి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు. అయితే నెహ్రూయే తిరిగి కాంగ్రెసు అధ్యక్షుడుగా వుంటారా? అన్న ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఆ విషయం యింకా ఆలోచనకు రాలేదని శ్రీ శాస్త్రి విశదం చేసారు.

కాంగ్రెసు మహాసభ ఏ తారీఖుల్లో జరగవచ్చు అన్న ప్రశ్నకు శ్రీ హరికృష్ణ మెహతాబ్ సమాధానంఇచ్చారు. బహుశా నవంబరు 15 వ తేదీనాడో, డిశంబరు 15 వ తేదీనాడో ఈ మహాసభ ప్రారంభం కావచ్చునని ఆయన అన్నారు.

విలేఖరులు వేసిన ఇతర ప్రశ్నలకు సమాధానం కాంగ్రెసు కార్యదర్శి శ్రీ శాస్త్రి ఇచ్చారు. ఆ సమాధానం ఈ విధంగా వుంది. కాంగ్రెసు మహాసభ ఎచ్చట జరగాలి అన్నది ఇంకా ఇదమిద్దంగా నిర్ణయం కాలేదు. ఈ సభను ఒరిస్సాలో ఎచ్చట జరిపితే బాగుంటుందో, పరిశీలించి, ఒక నివేదికను సంపవలసిందని, రాష్ట్ర కాంగ్రెసు సంఘాన్ని కాంగ్రెసు కార్యవర్గం ఆదేశించింది. ఈ నివేదిక అందిన అనంతరం, ఆ ప్రదేశాన్ని గూర్చిన కార్యవర్గం నిర్ణయం జరుగుతుంది. ఇంతవరకు ఒరిస్సాలో ఎప్పుడూ కాంగ్రెసు మహాసభ జరిగినట్లు లేదు. అందువల గూడా కార్యవర్గం ఉత్కళానికి అనుకూలంగా నిర్ణయించవచ్చు.

కార్యవర్గం ఈ సమావేశంలో మద్రాసు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడాన్ని గూర్చి గూడా చర్చించిందని శ్రీ శాస్త్రి వెల్లడించారు. అయితే, ఈ విషయమై కార్యవర్గం ఎట్టి నిర్ణయమూ చేయలేదు. కాని కాంగ్రెస్ అధ్యక్షులు త్వరలోనే ఆరాష్ట్రం నాయకులను కలుసుకొని తగిన ఆదేశాలు వారికి ఇస్తారు. అదీకాక, అచ్చట కాంగ్రెస్ పార్టీ నాయకుని ఎన్నిక అయ్యేదాకా ఏమీ తేలదు అని అయన అన్నారు.

మదరాసులో ఈ పార్టీ నాయకత్వాన్ని రాజాజీ వహించడాన్ని గూర్చి ఏమంటారు అని విలేఖరులు కాంగ్రెస్ కార్యదర్శిని ప్రశ్నించారు. రాజాజీ యిందుకు యిష్టపడటలేదని మద్రాసునుంచి వచ్చిన కొంతిమంది మిత్రులు అంటున్నారు అని ఆయన సమాధానం యిచ్చారు.

ఏయే రాష్ట్రాలలో కాంగ్రెసు శాసనసభాపక్షాలకు నిబంధనావళి మొదలైనయేర్పాట్లు లేవో, అట్టివాటికి, అట్టి నిబంధనావళులను వాటిని నిర్మించడానికిగాను కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు ఒక ఉపసంఘాన్ని నియమించినట్లు తెలుస్తున్నది. భారతరాజ్య పరిషత్తుకు కాంగ్రెసు తరఫు అభ్యర్థులను గూర్చి తయారు చేసిన జాబితాలలో కేంద్ర ఎన్నికల సంఘంవారు చేసిన కొన్ని మార్పులను యీ బోర్డువారు ఆమోదించారు.

ఈ జాబితాలు తయారు చేయడం పూర్తికావడంతో నేటినుంచి, యీ కేంద్ర ఎన్నికల సంఘం రద్దయిపో

మురళి క్రాసువర్డ్సు పోటీ నెం. 8.
సీలు అన్నగా
222 112 122 122 1
మురళి క్రాసు వర్డ్సు,
పలమనేరు. (చిత్తూరు జిల్లా)

సిం ధియూ
మదరాసు / రంగూను
రెగ్యులర్ సర్వీసు
ఎస్, ఎస్. "ఎంగ్లిస్టన్"
ఇప్పుడు 3–4–52 తేదీన
బయలుదేరును.
బయలుదేరువేళ 3–4–52 తేది
మధ్యాహ్నము 2 గంటలు.
ఏజెంట్లు:
కె. పి. వి. షేక్ మహమ్మద్
రౌతర్ అండ్ కో.,
41, లింగి చెట్టి వీధి, మద్రాసు-1.
టెలిగ్రాంలు: "JALANATH",
మద్రాసు. టెలిఫోన్ నెం. 4972.

శ్రీ శీతారామాంజనేయ కంపెనీ
నరసరావుపేట.
ఏజంట్లు పశకొలమునకు కొన్ని టిక్కెట్లు పుస్తకములు పంపనందున లోగడ ప్రకటించిన తేదీలు ఈ క్రింది విధముగా మార్చడమైనది. గమనింప ప్రార్థన. ముగింపు తేది: 15-6-52
కలుపు తేది: 25-6-52
బి. శ్రీరాములు,
కు. నాగేశ్వరరావు,
మేనేజర్లు.

టెండరు నోటీసు

ఇందుమూలముగ తెలియ జేయునదేమనగ, 1952 మే 1-వ తేదినుండి, 1953 మార్చి 31-వ వరకు గుంటూరు హెడ్ క్వార్టర్సు ఆసుపత్రి, తెనాలి, ఒంగోలు, చీరాల, బాపట్ల, నరసారావుపేటల ప్రభుత్వ ఆసుపత్రులకు, గురజాల ప్రభుత్వ డిస్పెన్సరీకి, సంగంజాగర్లమూడి, చెబ్రోలు, ఈమని, కొల్లిపర, ములూరు, అమృతలూరుల ప్రైమరీ మెడికల్ & పబ్లిక్ హెల్త్ సెంటర్లకు బోజనపదార్థములు ఆసుపత్రులకు కావలసి యుండు ఇతరవస్తువులను సప్లయిచేయుటకు సీలు వేసిన టెండర్లు 1952 ఏప్రిల్ 15-వ తేదీమంగళవారముఉదయము 10 నుండి మధ్యాహ్నము 2 గంటలవరకు ఆయా ఆసుపత్రులు నూపరింటెండెంటు, మెడికల్ ఆఫీసర్లచే వారి స్థానములవద్ద తీసుకొనబడును.

టెండరు నిబంధనల, కావలసిన వస్తువుల షెడ్యూలుయొక్క కాపీలును, టెండరు ఫారము రెండు కాపీలు రు. 5/-లు రుసుము, అమ్మకపు పన్నుతో. 0-1-3 చెల్లించి నూపరింటెండెంటువద్ద నుంచియును, మెడికల్ ఆఫీసర్ల వద్ద నుంచియు పొందవచ్చును. రుసుము రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా, మద్రాసులో గాని మద్రాసు ప్రభుత్వపు ఏ బ్రాంచీలలో గాని XXVII - Medical - Miscellaneous" అను హెడ్డింగు క్రింద చెల్లించి టెండరుకు సంబంధించిన ఫారం టెండెంటుకు, మెడికల్ ఆఫీసర్లకు ఆచలాను ఇచ్చి, అమ్మకపు పన్ను రొక్కము చెల్లించి ఫారములు పొందవలెను.

గమనింపు: 1-10-1951 తేదినాడు గాని ఆ పిమ్మట గాని పొందబడి, తహసీల్దారుచే సంతకము చేయబడిన ఒక సాల్వెన్సీ సర్టిఫికెటు, లేక గెజెటెడ్ ఆఫీసరుచే నమోదుచేయబడిన దాని సరైన నకలు ప్రతి టెండరుతోను పంపవలెను.

ఆర్. యస్. కేశవరాజ్,
డిస్ట్రిక్టు మెడికల్ ఆఫీసరు, గుంటూరు.

టెండరు నోటీసు

కాకినాడ, రాజమండ్రి, అమలాపురం, పెద్దాపురం, తుని, రామచంద్రపురం, భద్రాచలం (ఏజన్సీ), వెంకటాపురం (ఏజన్సీ) లలోని ప్రభుత్వ ఆసుపత్రులకు ది. 1-5-1952 నుండి ది. 31-3-53 వరకు భోజన పదార్థములు, ఆసుపత్రులకు కావలసిన ఇతర సరుకులు సప్లయి చేయుటకు (సీలువేసిన) క్రొత్త టెండర్లు దిగువ సంతకము గలవారిచే 1952 ఏప్రిల్ 15 మంగళవారం మ. 2 గం.ల వరకు తీసికొనబడును.

టెండరు నిబంధనల, వస్తువుల షెడ్యూలుయొక్క కాపీలును, అచ్చుపారములును ఫారముల నెట్టు 1-కి ఐదీడు క్రింద రు 5/-లు, అమ్మకపు పన్ను క్రింద రు 0-1-3 చెల్లించి దిగువ సంతకము గలవారివద్దనుండి పొందవచ్చును. ఫారములు ఐదీడు ప్రతుల్ని ప్రెజిడీలో 'XXVII Medical Miscellaneous' అను లెక్కను చెల్లించి ఆ చలానును ఇచ్చి, అమ్మకపు పన్ను రొక్కము చెల్లించి ఫారములు పొందవలెను.

ది 1-10-1951న గాని ఆ తరువాత గాని పొందబడి, తహసీల్దారుచే సంతకము చేయబడిన ఒక సాల్వెన్సీ సర్టిఫికెటు లేక ఒక గెజెటెడ్ ఆఫీసరు చే నమోదు చేయబడిన దాని సరైన నకలును, నిర్ణీత ఫారములో ఇంకమ్‌టాక్సు సెర్టిఫికేషన్ సర్టిఫికెటునుకూడ ప్రతి టెండరులోను చేర్చి పంపవలెను.

(సం) సి. సీతారామరాజు,
యం. బి. బి. యస్.
డిస్ట్రిక్టు మెడికల్ ఆఫీసరు,
తూర్పు గోదావరి, కాకినాడ.

చిత్తూరు తాలూకాలో క్షామ పరిస్థితి

రామకృష్ణ మఠంవారి పర్యటన వివరాలు

చిత్తూరి, మార్చి 21: "తినడానికి తిండి, త్రాగడానికి నీళ్లు, చేయడానికి పనిలేదు. పౌరకరల డిపోలలో ధాన్యం ఉన్నా కొనుక్కొనేందుకు డబ్బులేదు. ఏగ్రామానికి వెళ్ళి వాయిదేధూషీ" అని నిన్న మొన్న యీ తాలూకా వేసంతీరి ఫీర్కాలలో ఎన్నికోపురం, గొల్లపల్లి వెంకటాపురం, బింజం, బాగూరు పల్లి మొదలగు గ్రామాలలో పర్యటించిన రామకృష్ణ మఠం రాజమండ్రి శాఖాధ్యక్షులు శ్రీ నిత్యబోధానంద స్వామి మా విలేఖరితో అన్నారు.

రాయలసీమ ఉత్తర ప్రాంతాలలో పర్యటించి, ప్రజలకు తమ సహాయ మిస్తించుటకు రామకృష్ణ మఠంవారు నిత్యబోధానంద స్వామిని పంపారు. వీరివెంట పి. యస్. కృష్ణమూర్తిగారు కూడ వచ్చారు.

హిందూపురం, మడకశిరా తాలూకాలను గవర్నరు సందర్శించాలి

హిందూపురం, మార్చి 21: రాయలసీమలో క్షామ పరిస్థితులను స్వయంగా తెలుసుకొనుటకు బయలు దేరిన గవర్నర్ శ్రీ ప్రకాశ్ గారు అనంతపురం జిల్లా, మడకశిర, హిందూపురం తాలూకాలను సందర్శించారు. క్షామ నివారణ పనులు అమలు జరుపునట్లు చూడవలెను. అని హిందూపురం పట్టణ కాంగ్రెసు సంఘువారు, మొన్న పాయంత్రం కె. ఆర్. సత్యనారాయణయ్యగారి అధ్యక్షతన సమావేశమై తీర్మానం చేశారు.

బావులలో పూడిక తీయించాలని మున్సిపల్ కమిషనరును కోరుతూ మరో తీర్మానం చేశారు.

కంభంతాలూకాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి

కంభం, మార్చి 18: ఈ తాలూకా రైతు సంఘాధ్యక్షుడు గద్దె రామయ్యగారిలా వ్రాస్తున్నారు.

"కర్నూలు జిల్లాలోని మార్కాపురం కోయిలకుంట (బనగానిపల్లె సహా) తాలూకాలు క్షామపీడిత ప్రాంతాలుగా మద్రాసు ప్రభుత్వం ప్రకటించింది. ఈ తాలూకాలలో 44 గ్రామాలకు శిస్తు రెమిషన్ కూడా ఉత్తర్వు వచ్చింది. కాని కంభం తాలూకాకు కరవుప్రాంతంగా ప్రకటించకపోవుట విచారకరము. రెవెన్యూబోర్డు సభ్యుడు, కలెక్టరు కంభం వచ్చినప్పుడు, యీ తాలూకాలోని క్షామపరిస్థితులను, వాటి నివారణకు వెంటనే చేయవలసిన పనులను వివరిస్తు, ఒక విజ్ఞాపన సమర్పించారు. కంభం తాలూకాను కరవుప్రాంతంగా గుర్తించెదమని, త్వరలోనే కరవు నివారణపనులు ప్రారంభించెదమని చెప్పారు. కాని యింత వరకూ అలాంటి పనులేవీ ప్రారంభం కాలేదు. అన్నార చేదావంతు పండిన పొలాలకుగూడా శిస్తులు వసూలు చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల మొరలాలకించి, యథార్థ పరిస్థితులు గమనించి, తక్షణం కంభం తాలూకాను కరవుప్రాంతంగా ప్రకటించాలని కోరుతున్నారు."

కరువు బాధకు తోడు కలరావ్యాధి ప్రాబల్యం

రాజంపేట తాలూకాలో ప్రజల కడగండ్లు

కడప, మార్చి 19: రాజంపేట తాలూకా పెద్దరాలపాడు పెరుమాళ్ళపల్లి మూలవాడలో ఆకస్మికంగా 28 నుండికి కలరావ్యాధి సోకినట్లు, అందులో 14 గురు మరణించినట్లు నేడిదటికి వార్తవచ్చింది.

జీవనోపాధినిమిత్తం యిటీవల నెల్లూరు జిల్లాబళ్ళి తిరిగివచ్చిన కొందరు కూలీలద్వారా, యీ వ్యాధి యిచ్చట అంకురించినట్లు చెబుతున్నారు. ఈ వ్యాధి వ్యాపించకుండా, జిల్లా హెల్త్ ఆఫీసరుగారు, చుట్టుప్రక్కల 10 మైళ్లలోపు ఉన్న గ్రామాదులలో, కలరా ఇంజక్షన్ లివ్వడానికి ఏర్పాటు చేశారు. ఈ తాలూకాలో చాలాచోట్ల కరవుపరిస్థితు లేర్పడి ఉండడంచేతి, బీదప్రజలకు పనికల్పించే నిమిత్తం బావుల మరమ్మత్తులు, మూడుపనులు ప్రారంభింపబడినాయి. అనేక గంజి కేంద్రాలు యేర్పాటుచేయబడినవి. అంటు వ్యాధులు రాకుండా చూచేనిమిత్తం గంజికేంద్రాలలో హెల్త్ ఇన్‌స్పెక్టర్లను నియమించవలసిందని జిల్లా హెల్త్ ఆఫీసరు గారు ప్రభుత్వానికి సూచించారు. ఈ కేంద్రాలలో గంజి తియారు చేయడానికి, వాటిని పంచడానికి పాత్రలు పరిశుభ్రంగా ఉన్నవో లేవో తనిఖీ చేయడం యీ ఇన్‌స్పెక్టర్ల పని. గంజికేంద్రాలున్న ఊళ్ళలోని బావుల్లోను, కరువుపనులలో పనిచేసేకూలీలున్న ప్రాంతాల్లోని బావులలోనూ, క్లోరిన్ కలపాలని, ఈ కూలీలకుకలరా ఇన్‌జక్షన్‌లు యివ్వాలని, జిల్లా హెల్త్ ఆఫీసరుగారు సూచించారు. ఎక్కడెక్కడినుంచి నీటిబావులను త్రవ్వాలో, ఆ స్థలాలను నిర్ణయించే పని హెల్త్ ఇన్‌స్పెక్టర్లకు అప్పగించాలని గూడా యీయనగారు ప్రభుత్వానికి శిఫార్సు చేశారు.

ప్రస్తుతం కలరావ్యాధి అదుపులోకి తేబడినట్లు తెలుస్తున్నది. వ్వ. వి.

కడప, మార్చి 22: రాజంపేట తాలూకా పెరుమాళ్ళపల్లి, కొత్తపల్లి

అఖిలభారత కాంగ్రెస్ సంఘం కలకత్తా సమావేశం సమాప్తి

విదేశీ స్థావరాలు, ట్యునీషియా స్వాతంత్ర్య పోరాటంపై అనధికార తీర్మానాలకు ఆమోదం

లేక్ మైదాన్, మార్చి 23: అఖిలభారత కాంగ్రెస్ సంఘం కలకత్తా సమావేశం నేటిసాయంత్రం జరిగినసభతో పరిసమాప్తికి వచ్చింది. ఈ రెండురోజుల్లోను ఈ సంఘం 11½ గంటలపాటు చర్చలుజరిపి ఆరు అధికార తీర్మానాలను నాల్గు అనధికారతీర్మానాలను ఆమోదించింది. తక్కిన అనధికార తీర్మానాలన్నీ పరిహరించబడినాయి.

అ. భా. కాంగ్రెసు సంఘం యీ సమావేశంలో అంగీకరించిన అధికార తీర్మానాలు ఇవి: (1) రాజకీయ పరిస్థితులు (2) సుస్థిరవాద నిరసనం (3) విదేశాంగ విధానం (4) దక్షిణ ఆఫ్రికాలో భారతీయులు (5) ఆహార స్వయంసమృద్ధి (6) కాంగ్రెస్ వర్తమాన కార్యక్రమం. ఇందు రెండు తీర్మానాలు కొద్దిగా సవరించబడినాయి. కాంగ్రెసు నిబంధనావళి గూడా మూడుపట్లలో సవరించబడింది.

పాతే యీ సంఘం ఆమోదించిన అనధికార తీర్మానాలు ఇవి: (1) భారతదేశంలో విదేశీ స్థావరాలు (2) ఆచార్య వినోబా భూదానయజ్ఞ మహోద్యమం (3) ఖాదీ ఉద్యమం (4) ట్యునీషియా జాతీయ ఉద్యమం పట్ల సానుభూతి. కాంగ్రెసు సంస్థకు విరుద్ధంగా పనిచేసిన కాంగ్రెసువాదుల చర్యలను విచారించాలని శ్రీ బి. ఎస్. సేన్ ఒక అనధికార తీర్మానాన్ని ప్రతిపాదించారు. యీ తీర్మానాన్ని కార్యవర్గం పరిశీలనకు పంపారు. అఖిల భారత కాంగ్రెసు సంఘం నిశ్చయించింది.

ఈ సమావేశంలో పండితి నెహ్రూ రెండు ఉపన్యాసాలు మాత్రం ఇచ్చారు. ఒకటి సభను ప్రారంభిస్తూ, రెండోది చర్చలను ముగింపుకు తెస్తూ; మౌలానా ఆజాద్ గాని, పండితి గోవిందవల్లభపంత్ గాని అసలు మాట్లాడనే లేదు. పండితి నెహ్రూ తన రెండో ఉపన్యాసంలో ప్రతిపాదిటివ్ డిటెన్షన్ చట్టాన్ని గూర్చి మాట్లాడారు. సభకు హాజరైన అశేషజనం ఆయన ఈ ఉపన్యాసాన్ని అప్రమత్తులై విన్నారు. నెహ్రూ ఈ తన ఉపన్యాసంలో ఈభాగాన్ని ఇంగ్లీషులోను హిందీలోనుగూడా సోపపత్తికంగా తన వాదాన్ని వివరించారు.

ఏ. ఐ. సి. సి. సమావేశం పూర్తికాగానే పెద్ద గాలిదుమారంవచ్చింది. ఆ తర్వాత వెంటనే కొద్దిగా వర్షం కురిసింది. పత్రికలవారికోసం, మరి ఇతర అవసరాలకోసం వేసిన కొన్ని గుడారాల గుడ్డకప్పలు ఎగిరిపోయి నెమ్మదిగా ప్రారంభమైన ఈ తుప్పర, చివరకు తుపానుగా మారింది.

నేడు జరిగిన ఈ రెండవనాటి ఏ. ఐ. సి. సి. సమావేశానికి దాదాపు 40 వేల మందికి పైగా జనం వచ్చారు. ఏ. ఐ. సి. సి. సభ్యులు దాదాపు 300 మందిన్నీ, కార్యవర్గ సభ్యులో 15 మందిన్నీ ఈ సమావేశానికి హాజరయ్యారు. 1989 అనంతరం కలకత్తాలో ఏ. ఐ. సి. సి. ఇదే సమావేశం కావడం.

ఆమోదించిన తీర్మానాల వివరాలు

భారత గణతంత్ర రాజ్యంలో ప్రథమ సర్వాయంగా వయోజన ఓటింగు పద్ధతిని జరిగిన ఎన్నికలలో గెలుపుపొందిన కాంగ్రెసుపార్టీ ప్రజలు తమమీద వుంచిన ఈ పరిపాలనాభారాన్ని సక్రమంగా నిర్వహించడానికి వీలుగా కాంగ్రెస్ మహాసంస్థను పునరుజ్జీవింప చేయడానికి గాను తగిన చర్యలు తీసుకోవాలని నేటి ఏ. ఐ. సి. సి. సమావేశంలో నిశ్చయించింది.

పి. సి. సి. లను, డి. సి. సి. లను పునర్నిర్మించడం ద్వారా, కాంగ్రెస్ సంస్థకు నవచైతన్యాన్ని చేకూర్చడానికి, ఎన్నికల సమయంలో కాంగ్రెసు విజయానికి తోడుపడిన యువజనం ఎక్కువగా ఈ సంస్థలో చేరేటట్లు చూచి, దీనికి పుష్టి చేకూర్చడానికి గూడా ఏ. ఐ. సి. సి. కృతనిశ్చయమై వుంది.

శాసనసభల నియోజక వర్గాలు ప్రాతిపదికగా కాంగ్రెసు కమిటీలను ఏర్పాటుచేసి, తద్వారా జన బాహుళ్యంతో అతి సన్నిహితమైన సంబంధాలను పెంచుకోవాలని గూడా ఏ. ఐ. సి. సి. నిశ్చయించింది. ఈ నియోజకవర్గ కాంగ్రెసు కమిటీల ఏర్పాటులో తాలూకా సంఘాలు, జాతీయసంఘాలు, పంచాయితీ సంఘాలు రద్దయి పోతాయి.

కాంగ్రెసు సభ్యత్వ రుసుమును గూడా ఏ. ఐ. సి. సి. మార్చింది. పూర్వం వున్న పాతిక సభ్యత్వాన్నే తిరిగి ఇప్పుడువున్న రూపాయి రుసుము స్థానే ఏర్పాటు చేసింది. ఇందువల్ల కాంగ్రెసులో ఎక్కువ మంది ప్రజ చేరడానికి అవకాశం కలుగుతుంది. మరో అధికార తీర్మానంలో కాంగ్రెస్, దక్షిణ ఆఫ్రికాలో నల్ల జాతి జనానికి మానవ హక్కులను ప్రసాదించక పోవడాన్ని నిరసిస్తూ అందువల్ల అచ్చట అంతర్జాతి కలహం పెద్ద ఎత్తున ప్రారంభం కావచ్చునని హెచ్చరిస్తూ, దక్షిణ ఆఫ్రికా సుప్రీంకోర్టు తీర్పును పాటించి అచ్చటి ప్రభుత్వం ఈ జాతి ద్వేష విధానానికి స్వస్తి చెప్పగలదని ఏ. ఐ. సి. సి. ఆశించింది.

నెహ్రూ విదేశాంగ విధానాన్ని అఖిలభారత కాంగ్రెస్ సంఘం ఆమోదించింది. ఆసియాలోను, ఆఫ్రికాలోను వలస రాజ్యాధికారాలు అంతమై పోవాలని, ఇని అంతం కావడం వల్ల ప్రపంచ శాంతికి దోహదం కల్గుడేమోగాక, ప్రపంచం అభ్యున్నతికి సావకాశంగూడా కల్గుతుందని ఏ. ఐ. సి. సి. భావించింది. ఈ తీర్మానాన్ని శ్రీ మొరార్జీ దేశాయి ప్రతిపాదించారు. ప్రపంచ రాజ్యాలు ఆయుధాల పెంపకం నిమిత్తం చేస్తున్న కృషినిమనం ప్రతిఘటించాలని, తద్వారా ఇంకో ప్రపంచయుద్ధం రాకుండా చూడాలని ఆయన అన్నాడు.

మతైకవాదాన్ని నిరసిస్తూ కార్యవర్గం ఆమోదించిన తీర్మానాన్ని బాబూ పురుషోత్తందాస్ టాండన్ ఏ. ఐ. సి. సి. లో ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని, ఆహార స్వయం సమృద్ధిని గూర్చిన తీర్మానాన్ని గూర్చి అఖిల భారత కాంగ్రెసుసంఘం ఏకగ్రీవంగా ఆమోదించింది.

కాంగ్రెస్ అద్యతన కార్యక్రమం

కాంగ్రెసు అద్యతన కార్యక్రమానికి సంబంధించిన తీర్మానాన్ని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి (కాంగ్రెసు కార్యదర్శి) ప్రవేశపెట్టారు. దీనికి వడ్డి శ్రీ పరాశర్‌లు రెండు సవరణలను ప్రతిపాదించారు. ఇంకా కొన్ని సవరణలు వచ్చాయిగాని, రెండు సవరణలు తప్ప తక్కినవన్నీ తిరస్కరింపబడినాయి. ఈ సవరణలతో ఈ తీర్మానం ఆమోదించబడింది.

తీర్మానంలో మండల సంఘాలను 25–30 గ్రామాలను ప్రాతిపదికగా తీసుకుని ఏర్పాటు చేయాలనివుంది. శ్రీవర్మ సవరణలో ఈ ఏర్పాటు, 30 కి మించని గ్రామాలతో ఈ మండల సంఘాల నిర్మాణం జరగాలని తీర్మానం సవరించబడింది. శ్రీ శత్రుఘ్న శరణ్ సవరణతో తీర్మానం చివరి భాగంలో అడుగు పేరాకు పైన వున్న పేరాలో, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలు కాంగ్రెస్ మంత్రివర్గాల మీద ఆవిశ్వాస తీర్మానాలను చేయరాదు అన్న దానిలో ఈ "చేయరాదు" అన్న మాటకుబదులు "ప్రతిపాదించనేరాదు" అన్న మాటలు చేర్చబడినాయి.

ఈ తీర్మానం మీద చర్చ నేటి మధ్యాహ్నం 3½ గం.లకు ఏ ఐ.సి.సి. లో ప్రారంభమైంది. శ్రీజగ్జీవన్ రాం ఈతీర్మానాన్ని బలపరిచారు. ఎన్నికల్లో సెగ్గడంవల్ల కాంగ్రెస్‌మీద గురుతర మైన బాధ్యతపడింది. దేశం శాంతి సౌభాగ్యాలకు అలవాలమై వుండే రీతిగా యీక కాంగ్రెస్ వ్యవహారాల నడపవలసివుంది. ఈబాధ్యతను కాంగ్రెస్ తప్ప మరి ఏ ఇతర పార్టీగాని నిర్వహించలేదని ఎన్నికలలో ప్రజలు స్పష్టంగా తేల్చి చెప్పారు. పోనే ఈ బాధ్యతను సరిగ్గా నిర్వహించాలీ అంటే కాంగ్రెసు మారుతున్న పరిస్థితులతో అనుగుణంగా మారుతూ, సత్వర చర్యలకు దిగవలసి వుంటుంది. అందువల కాంగ్రెసులో నూతనతేజాన్ని కల్గించడం అవసరంగా కన్పిస్తున్నది. మరి ఈపని యువకులు నిర్వహించవలసిందే. అందుచేతనే యువజనం కాంగ్రెసులో ఇతోధికం చేరేటట్లు చూచి, ఈ సంస్థకు ఒక నూతనశక్తిని, ఒక నవచైతన్యాన్ని కల్గించడం ముఖ్యమని ఈ తీర్మానం ఉద్ఘోషిస్తున్నది. అదీకాక కాంగ్రెస్ కార్యక్రమాలను, ప్రణాళికలను అమలుజరపడం విషయమై శక్తి వంతంగా పని జరగడానికిగాను కార్యకర్తలకు జీతాలు ఏర్పాటుచేయడం ఈ విషయాన్ని గూర్చి ఆలోచించడం మంచిది. ప్రజలలో చైతన్యం కల్గించడం ఎక్కువమంది జనాన్ని కలుసుకొని కాంగ్రెసు పండితాన్ని అందించడం, మనలర్యు సాధనకు అవసరమైన విషయాలు. మరిసంక్షిప్తంగా ఇందులో పనిచేసే మనుష్యులు వుంటేనేగాని ఇది సరవేరేపనికాదు. ఇంకో విషయం ఏమిటంటే, కాంగ్రెస్ సిద్ధాంతాలపట్ల సానుభూతి గలవారి సందరిని కార్యకారులను చేయడానికిగాను, వారు కాంగ్రెస్ సంస్థలో చేరేటట్లు చూడవలసిన అవసరం గూడా వుంది. అని ఆయన అన్నారు.

శ్రీ జగ్జీవనరాం చేసిన ఈ చివరి సూచన శ్రీ లాల్ బహదూర్ శాస్త్రికి నచ్చలేదు. అందువల్ల ఆయన చర్చలో కల్పించుకొని, ఇటా తాత్కాలికంగా కాంగ్రెస్ కార్యక్రమాల్లో పాల్గొని, తర్వాత ఏమి పట్టవట్లు పూరుకోనే రకం కార్యకర్తలకు కాంగ్రెస్ సంఘాల్లో ప్రవేశం కల్గించడం తన అభిమతానికి వచ్చినవిషయం కాదని అన్నారు. కాని ఇంతలో నెహ్రూ అందుకొని, తీర్మానంలో అట్లా, చెయ్యాలనిగాని, వారిని వెంటనే కాంగ్రెస్ సంఘాల్లోకి తీసుకోవాలని పట్టుటా లేదని, అయితే, ఇతోధికంగా ఇట్టి కార్యకర్తలకు పని ఇచ్చి, కాంగ్రెస్ అశయాలలో వారికి విశ్వాసం కుదిరిన అనంతరం కాంగ్రెస్‌లోకి తీసుకోవడం మంచిది అని మాత్రమే ఈ తీర్మానం చెబుతున్నదని స్పష్టం చేసారు.

తర్వాత శ్రీ శత్రుఘ్న శరణ్ సిన్హా ఒక సవరణను ప్రతిపాదించారు. శాసనసభలకు, పార్లమెంటుకు ఎన్నికయిన కాంగ్రెసు సభ్యుల సందరిని రాష్ట్రకాంగ్రెసు సంఘాల్లోకి, వాటిల్లోకి తీసుకోవాలని ఈ సవరణలో ఆయన కోరారు. శ్రీ వీరేంద్రవర్మ సవరణగూడా ఈ సందర్భంలోనే వచ్చినది. తీర్మానంలో ఉటంకించబడివున్న విధంగా 25, 30 గ్రామాలు ప్రాతిపదికగా మండల కాంగ్రెసు సంఘాలను ఏర్పాటుచేస్తే, అవి పెద్దవి అయిపోతాయి గాబటి, 12 15 గ్రామాలను ప్రాతిపదికగా తీసుకొని ఈ సంఘాలను ఏర్పాటు చేయడం మంచిదని ఆయన ఇందులోసూచించారు. అయితే రాజస్థాన్‌వంటి ప్రదేశాలలో ఈ 15 గ్రామాల నియమానికి అంగీకరిస్తే ఈ సంఘాలు ఏర్పాటు చేయడమే కష్టమైపోతుంది. అందువల్ల నెహ్రూ కల్పించుకొనిన, 30 గ్రామాలకు మించకుండా అని తీర్మానాన్ని సవరిస్తే సరిపోతుంది అని అన్నారు. శ్రీ బనారసీదాస్ గూడా కేంద్రంలోను, రాష్ట్రాల్లోను ప్రభుత్వోద్యోగుల నైతిక ప్రవర్తనపొరపాటేటట్లు చూడాలని ఈ తీర్మానం మరోపేరాను చేరిస్తే బాగుంటుందని సూచించారు. ఈ తీర్మానం కాంగ్రెసు కార్యక్రమానికి సంబంధించింది. గనుక, ప్రభుత్వాలను ఆదేశాలను ఇవ్వడం ఇందులో పనికిరాదని నెహ్రూ అన్నారు. అయితే, ఈ తీర్మానాన్ని అమలుజరపడానికి తగిన ఏర్పాట్లు కాంగ్రెసు హైకమాండు వారు చేయాలని, లేకపోతే, ఇన్నిమంచి అభిప్రాయాల కొగిలిం మీదకు ఎక్కినవి ఎక్కినట్లే వుండిపోతాయని శ్రీ బనారసీదాస్ హెచ్చరించారు.

కాంగ్రెసు ప్రభుత్వాలమీద అవిశ్వాసతీర్మానాలను ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాలలో తీసుకురావడాన్ని గూర్చి తీర్మానంలో వున్న పేరాకు, శ్రీ పరాశర్ ఒక సవరణ తెచ్చారు. అందులో చేయరాదు. అన్న మాటలను తొలగించి, "ప్రతిపాదించరాదు" అన్న మాటలను చేర్చడం ఔచిత్యవంతంగా కన్పిస్తుందని ఈ సవరణలో శ్రీ పరాశర్ సూచించారు. కాంగ్రెసు సంఘాలకు అట్టి తీర్మానాలను చేసే అధికారమే లేనప్పుడు, అసలు అట్టి తీర్మానాలను ప్రతిపాదించడం గూడా ఎందుకని ఆయన ప్రశ్నించారు.

కాంగ్రెస్ జీతపు కార్యకర్తలు ఎన్నికల్లో అభ్యర్థులుగా నిలబడేందుకు వీలులేదని, యువకులయిన వారిని కాంగ్రెస్ సంఘాలలోకి ఎక్కువగా తీసుకురావాలని శ్రీ రాధారామణ్ సూచించారు.

శ్రీ బసంతలాల్ మురార్కా మండల కాంగ్రెస్ సంఘాలను ఏర్పాటు చేయడంలో అసెంబ్లీ నియోజకవర్గాన్ని ప్రాతిపదికగా తీసుకోవడం తగదని, అట్లా తీసుకున్న పక్షంలో కొన్ని కొన్నిచోట్ల ఇట్టి ఒక్కసంఘం అంతటి ప్రాంతాన్ని చూచుకోవడం కష్టమైపోతుందని అన్నారు.

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, శ్రీ శర్మ, శ్రీ పరాశర్‌ల సవరణలను ఆమోదించారు. ఈ సవరణలను ఆమోదించడంతో, శ్రీ మురార్కా సూచనలు ఫలించినట్లే అవుతున్నదని ఆయన అన్నారు. శ్రీ రాధారమణ్ అన్నట్లు జీతపు కార్యకర్తలు ఎన్నికలకు నిలబడటం మంచిదికాదని శ్రీ శాస్త్రి అంగీకరించారు. అయితే శత్రుఘ్న శరణ్ సూచించినట్లుగా శాసనసభ్యులు అందరినీ రాష్ట్రకాంగ్రెస్ సంఘాల్లోకి తీసుకోవడం తగినపని కాదు. అప్పుడు అట్టి సంఘాల్లో సభ్యులు ఎక్కువయిపోతారు. అని ఆయన వాదించారు. ఈ తీర్మానం చాలా ముఖ్యమైంది. దీన్ని కాంగ్రెసు అమలుజరపడంలో కాంగ్రెసువాదులంతా గట్టిగా పనిచేయాలి. కాంగ్రెసు భవిష్యత్తు అంతా ఈ తీర్మానంమీద ఆధారపడివుంది. అని ఆయన ఒక విజ్ఞప్తి చేశారు.

లేక్ మైదానం, మార్చి 23: ట్యునీషియా ప్రజలు సాగిస్తున్న జాతీయ పోరాటంపట్ల సానుభూతిని వెల్లడిస్తూ అఖిలభారత కాంగ్రెసుసంఘం నేడొక తీర్మానాన్ని ఆమోదించింది.

ఈ తీర్మానాన్ని శ్రీ సి. ఇ. భరతిన్ ప్రవేశపెట్టారు. ఈ ఫ్రెంచిఇండియా నాయకుడు ట్యునీషియా ప్రజల స్వాతంత్ర్యంకోసం పోరాడుతున్నారు. ఆ పోరాటంపట్ల మనం ఆదరాన్ని ప్రకటించవలసివుంది. ఆసియా రాజ్యాలు, ఆఫ్రికా రాజ్యాలుగూడా ఈ పోరాటం సానుభూతిని వక్తీంచివున్నాయి. అందుకు మనం ఈ రాజ్యాలనుగూడా అభినందిస్తున్నాం అని ఈ తీర్మానంలోవుంది. ఈ తీర్మానాన్ని ఏ. ఐ. సి. సి. ఏకగ్రీవంగా ఆమోదించింది.

నేడు జరిగిన ఏ. ఐ. సి. సి. సమావేశం ముందుకు తొమ్మిది అనధికార తీర్మానాలు చర్చకువచ్చాయి. ఈ తొమ్మిదింటిలో నాలుగు మాత్రమే ఆమోదించబడినాయి. తక్కిన నవాటిల్లో కొన్ని ఉపసంహరించుకో బడటమో, సభవారిచేత నిరాకరింపబడటమో జరిగింది. పశ్చిమ బెంగాలునుంచి వచ్చిన శ్రీ బి. ఎన్. సేన్ తెచ్చిన ఒకతీర్మానం కార్యవర్గం పరిశీలనకు పంపబడింది. ఇది ఎన్నికల్లో కాంగ్రెసుకు వ్యతిరేకంగా పనిచేసిన కాంగ్రెసువాదుల చర్యలను విచారించడానికి సంబంధించింది.

ఇండియాలో విదేశీ ప్రాంతాలు

ఇండియాలో ఇంకా మిగిలివున్న విదేశీ ప్రాంతాలనుగూర్చిన తీర్మానాన్ని శ్రీ సి. ఏ. భరతిన్ ప్రవేశపెట్టారు. ఈ ప్రాంతాల తాలూకు అధికారాన్ని శాంతియుతంగా భారతదేశంపరం చేయకపోవడంపట్ల ఈ తీర్మానంలో విచారం వెల్లడించబడింది. ఇట్టి స్థావరాలు ఇంకా నిలబడివుండడం ఇండియా వికృతికు, భద్రతకుగూడా క్షేమంకాదు కాబట్టి అవి భారతదేశంపరం అయ్యేందుకు వీలుగా, త్వరగా తగినచర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతఅయినా వున్నదని ఈ తీర్మానంలో హెచ్చరించబడింది.

ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, ఇది పుదుచ్చేరి, కారైక్కాల్, మాహే, యానామ్, గోవాలకు సంబంధించినదని, ఈప్రాంతాలలో దాదాపు 10 లక్షలమంది భారతీయులు ఇంకా స్వాతంత్ర్యం లేక అలమటిస్తున్నారని శ్రీ భరతిన్ అన్నారు. ఈ ప్రాంతాలలో వాక్ స్వాతంత్ర్యం గాని, పత్రికా స్వాతంత్ర్యం గాని, సమావేశ స్వాతంత్ర్యంగాని లేదు. దేశభక్తులయినవారు ఎంతోమంది జైదుల్లో పడి మగ్గుతున్నారు. అందువల్ల వారి కష్టనష్టాలు ఏమిటోగూడా మనకు తెలిసే సావకాశం గూడా లేకుండా పోయింది అని ఈయన వల్లడి చేశారు.

భారతదేశానికి స్వాతంత్ర్యం రావడంతో తమకుగూడా స్వాతంత్ర్యం వస్తుందని, ఈ ప్రాంతాలలోని ప్రజలు ఆశించారని, అచ్చట ప్రజా ఉద్యమాల అవసరం తీరిపోతుందని గూడా వారుఅనుకున్నారని, అయితే 1947 నుంచి భారత ప్రభుత్వం శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకుందామని చేసిన ప్రయత్నాలేమీ ఫలితానికి రాలేదని ఆయన చెప్పారు. ఇక ఇప్పుడుగనుక, పరిస్థితులు విషమించి ప్రపంచయుద్ధంగనుక వచ్చిందా ఈ ప్రాంతాలు విదేశీ ప్రభుత్వాలకు సైనిక స్థావరాలుగా మారిపోగలవని, అందువల్ల ఇండియా విదేశాంగ విధానం దెబ్బతినే సావకాశం కల్పితం కావచ్చునని ఆయనభయపడుతున్నట్లు వివరించారు. ఈ తీర్మానాన్ని సభవారు ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఎన్నికల్లో కాంగ్రెస్‌కు విరుద్ధంగా పనిచేసిన

పైకప్పు కడ్డీలు

పర్మిట్లు లేకుండా పైకప్పు కడ్డీలు 5/8", 1/2", 3/8", 1/4" సైయా మీటరు పైజాలలో సప్లయి చేయబడును. వాడుక దార్లు వ్రాయండి. మూసీస్, రాయపురం, మద్రాసు.

తెలుగు సంవత్సరాదివారు

విలాస విమాన స్వారీలు

మీనంబాకంవద్ద

ఉ. 8 నుండి 11 వరకు,

సా. 3-30 నుండి 5-30 వరకు.

రేట్లు: స్వారి 1-3 రు. 10/- 12 సంలు లోపు వయసు పిల్లలకు రు. 6 - రు. బుకింగు మద్రాసు వ్యయింగ్‌క్లబ్‌వద్ద.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

ఈ రైల్వేలో డిపార్టుమెంటు లకు వడుపబడుచున్న రిఫ్రెష్‌మెంటు రూములకు 1—5—1952 నుండి వచ్చే ఆరు నెలలవరకు వంటనెయ్యి ముఖ్యముగా 'AGMARK' నెయ్యి సప్లయి చేయుటకు సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

2. టెండర్లు నిర్ణీతఫారములో పంపవలెను. ఒక్కొక టెండరు ఫారం ఖరీదు రు 5/-లు. ఈ సొమ్ము స్వయముగా గాని ముఖ్యార్థుల ద్వారా గాని ఈ రైల్వే డే-మాస్టర్ అండ్ కాషియరుకు చెల్లించవలెను. టెండరు ఫారములు ఒకరికి మరియొకరికి మార్చుకొనగూడదు. వాటి ఖరీదు వాపసు చేయబడదు.

3. టెండర్లు నిర్ణీతఫారములో పంపవలెను. ఒక్కొక టెండరు ఫారం ఖరీదు రు 5/-లు. ఈ సొమ్ము స్వయముగా గాని ముఖ్యార్థుల ద్వారా గాని ఈ రైల్వే డే-మాస్టర్ అండ్ కాషియరుకు చెల్లించవలెను. టెండరు ఫారములు ఒకరికి మరియొకరికి మార్చుకొనగూడదు. వాటి ఖరీదు వాపసు చేయబడదు.

4. టెండరు ఫారములు ది 15-4-52 సా. 3 గం.ల తరువాతి జారీ చేయబడవు. ధరావతు సొమ్ము రు 500/- డేమాస్టర్ అండ్ కాషియర్ కు ది. 15-4-1952 సా. 3 గం.ల లోపున చెల్లించవలెను. ఇది వాపసు యివ్వబడును.

5. టెండర్లు దిగువ సంతకందారు ఆఫీసులో 18-4-52 వరకు తీసుకొనబడును. టెండర్లమీద "రిఫ్రెష్‌మెంటు రూములకు నెయ్యి సప్లయి చేయుటకు టెండరు" అని వ్రాయవలెను.

6. తక్కువ టెండరుగాని మరియే టెండరుగాని అంగీకరింపవలసిన బాధ్యత రైల్వేవారికి లేదు.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు,
17-3-1952, మద్రాసు.

దక్షిణ రైల్వే.

టెండరు నోటీసు

1. ఈ రైల్వే తాలూకు డిపార్టుమెంటులుగా వడుపబడుచున్న రిఫ్రెష్‌మెంటు రూములకు 1—5—1952 నుండి ఒక సంవత్సరకాలము 'మందారపు' విడి ఆకులు సప్లయి చేయుటకు సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

2. టెండర్లు నిర్ణీత ఫారములో పంపవలెను. ఒక్కొక టెండరు ఫారము ఖరీదు రు. 5/-లు. సదరు సొమ్ము మద్రాసు, పార్కు టౌన్‌లోని ఈ రైల్వే డే-మాస్టర్ అండ్ కాషియర్‌కు మనియార్డరు ద్వారా గాని, ఖర్చుగా గాని చెల్లించవలెను. టెండరు ఫారములు ఒకరికి మరియొకరికి మార్చుకొనగూడదు. వాటి ఖరీదు వాపసు చేయబడదు. ఈ రైల్వే డే-మాస్టర్ అండ్ కాషియర్‌వల్ల జారీ చేయబడు రు 5/-ల ఆఫీషియల్ రసీదును చూపినచో, నియమ నిబంధనలతో సహా టెండరు ఫారము సప్లయి చేయబడును.

3. టెండరుతోపాటు టెండరుదారు ఒరిజినలులో నిర్ణీతమైన ప్రోఫార్మాలో ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు దాఖలు చేయవలెను. ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు లేకుండా సంపు యే టెండరైనను నిరాకరింపబడును.

4. టెండరు ఫారములు 10-4-52 తేది సాయంత్రము 3 గంటల వరకు మాత్రమే సప్లయి చేయబడును.

5. టెండరుఫారములు 16-4-1952 తేది సాయంత్రము 3 గంటల వరకు దిగువ సంతకముదారు ఆఫీసులో తీసుకొనబడును.

6. ధరావతు సొమ్ము రు. 250/-లు మద్రాసు పార్కు టౌనులోని ఈ రైల్వే డే-మాస్టర్ అండ్ కాషియర్‌కు 12-4-1952 తేది మధ్యాహ్నము 12 గంటలలోపున చెల్లించవలెను.

7. తక్కువ టెండరుగాని మరియే టెండరుగాని అంగీకరింపవలసిన బాధ్యత రైల్వేవారికి లేదు.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు,
15-3-1952, మద్రాసు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, Madras.

క్రీడా రంగం

హైదరాబాద్ టెన్నిస్

హైదరాబాద్, మార్చి 23: నేటి సాయంత్రం ఆర్. ఆర్. సి. ఆవరణంలో జరిగిన రైల్వే రిక్రియేషనుకప్ ఓపెన్ టెన్నిస్ టూర్నమెంటు డబుల్స్ ఫైనల్సులో జె. ఆర్. సాహూర్, సజ్జన్ హుసేన్‌లు గెలిచారు. వీరు ఎం. వి. బాల్జి, ఫక్రుండా అలీ ఖాన్‌లను ఓడించారు. (6-2, 6-3, 9-7.)

మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్సులో మిస్ గణేశ్ రావ్, ఫక్రుండా అలీ ఖాన్‌లు మిసెస్ దళాల్, జె. ఆర్. సాహూర్‌లతో ఆడుతున్నారు. ఆట ఇంకా పూర్తి కాలేదు. (6-3).

ప్రెసిడెన్సీ ఫుట్‌బాల్

మద్రాసు, మార్చి 23: నేటి సాయంత్రం ఎం. యు. సి. గ్రౌండ్సులో జరిగిన ప్రెసిడెన్సీ ఫుట్‌బాల్ టూర్నమెంటులో కోళికోడ్ యంగ్ చాలెంజర్స్ జట్టు తిలక్ మోతీ జట్టును ఓడించి (3-1), క్వార్టర్ ఫైనల్సులో ప్రవేశం సంపాదించింది.

మోహన్ బాగన్ జట్టుకు సమఉజ్జీ

కోళికోడ్, మార్చి 23: భారత దేశంలో ప్రఖ్యాతి కన్న మోహన్ బాగన్ (కలకత్తా) జట్టుకు నేడిక్కడ కన్ననూర్ లక్కీస్టార్స్ జట్టు సమఉజ్జీగా నిలబడ్డారు. ఇక్కడ జరుగుతున్న సీట్ నాగ్జీ అమర్జీ మెమోరియల్ ఫుట్‌బాల్ టూర్నమెంటులో ఈ వేళ సెమిఫైనల్స్ ఈ రెండు జట్లూ ఆడినవి. ఉభయులూ ఒక్కగోలును కూడా చేయలేకపోయినందువల్ల డ్రా అయినది. కన్ననూర్ జట్టు గోలీ పురుషోత్తమన్ చాల సమర్థతతో గోలును కాపాడి, కలకత్తాజట్టును అరికట్టాడు.

రేపు మళ్లీ ఈ రెండు జట్లూ ఆడి, గెలిచినవారు బుధవారంనాడు జరిగే ఫైనల్స్ పోటీలో హిందూస్థాన్ ఏర్ క్రాఫ్ట్ జట్టు (బెంగుళూరు)ను ఎదుర్కొంటారు.

మోహన్ బాగన్-ముఖర్జీ, బారువా, ఛార్, ఆర్. సేన్, బి. జెజ్, ఎ. ఘోష్, బాబు, ఎస్. ఘోష్, బసీత్, ఆర్. బోస్, దాస్‌గుప్తా.

లక్కీ స్టార్స్—పురుషోత్తమన్, పన్నికృష్ణన్, కృష్ణన్ సీనియర్, కరుణన్, బాబు, దాస్, రాఘవన్, కృష్ణన్ జూనియర్, గోవిందన్, పప్పు, కోయా.

కొలంబో సాకర్

కొలంబో, మార్చి 23: నేడిక్కడ ముగిసిన క్వాడ్రాంగ్యులర్ సాకర్ (ఫుట్‌బాల్) టూర్నమెంటులో పేచీ వచ్చింది. ఫైనల్సులో పోటీ చేసిన ఇండియా, పాకిస్థాన్ జట్లు 'డా' చేసినవి. ఈ నిర్ణయాన్ని ఇండియా అంగీకరించలేదు. ఇటువంటి పరిస్థితుల్లో మొత్తం పోటీలో ఉభయ జట్లూ సాధించిన సగటు గోల్సును పట్టి కప్పు ఇవ్వవలసి ఉంటుందని నిబంధనలు చెప్తున్నవి. కాని, సింహళ ఫుట్‌బాల్ ఎసోసియేషన్ మాత్రం కప్పును ఉభయదేశాలూ చెరి ఆరు నెలలూ ఉంచుకోవాలని, ముందు ఎవరికి పోవలసిందీ టాస్ ద్వారా నిర్ణయించాలనీ ప్రతిపాదించినది.

రేడియో

మార్చి 26 బుధవారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) వలె 7-30 మద్రాసు వలె 8 ఆంగ్లమున వా॥.

మ॥ 1 మద్రాసు (బి) వలె 1-30 మద్రాసు (ఎ) వలె 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 2 మద్రాసు (బి) వలె, 2-15 మద్రాసు (ఎ) వలె, 4 బొమ్మరిల్ల నందనోదయం. ఉగాది ముప్పటలు చూడబోవుట. బృందగీతం. పెరిమాలోకం (రూపకం), బాల బాలికల జంత్రసమ్మేళనం, చెంబునాటకం (జానపద సంగీతం), మార్దిసంగీతం. పురాణశ్రవణం.

సా॥ 5 30 దారిపక్క పిచ్చిహరి నాదస్వరం. 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-20 గానసుధ (రికార్డులు). 6-30 గ్రామస్థుల కార్యక్రమం. ఋతుచక్రం సంగీతరూపకం శ్రీ శ్రీ. 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమము ఉగాదిస్తుతి-పంచాంగ శ్రవణం, కె. శ్రీనివాస రోహిణి. 7-30 ఛిత్రవాణి (బి). 8 మద్రాసు వలె, 8-30 మంగళంవలె బాలమురళీకృష్ణ (గాత్రం). 9 ఆంగ్లమున వా॥ 9-15 గీతావళి ఎమ్. సి. నరసిరాజు. 9 30 ద్వారం వెంకటస్వామినాయుడు వయొలిన్.

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతము 7-15 తమిళమున వా॥ 7-30 ఘంటసాల వెంకటేశ్వరరావు (గాత్రం), 8 ఆంగ్లమున వా॥ 8-15 తెలుగువెలుగు సదస్సు.

మ॥ 12-30 1 మహిళామండలి (తమిళం), 1-30 గీతమంజరి (బి) 1-40 హిందీలో వా॥ 1-50 ఫిల్మ్‌సంగీతం (బి) 2 తమిళమున వా॥ 2-10 మద్రాసు (బి) వలె 2-15 ఎ అసమాయాదేవి, కె. పీతాదేవి. అష్టపదులు. 4 మద్రాసు (బి) వలె 4-30 పాశ్చాత్య సంగీతము (రికార్డులు).

సా॥ 5-30 విజయవాడవలె. 6 ఆంగ్లమునవా॥ 6-10 స్థానికప్రకటనలు వాతావరణము. 6-15 ఎస్. ఏ. పాలసారథి వీణ. 7 చిత్రగానము (బి). 7-15 తమిళమున వా॥ 7-30 జంత్రవమ్మేళనము. 7-45 మాహాణ మున్నేంద్రం (తమిళసంగీతం). 8 మద్రాసు (బి) వలె. 9 ఆంగ్లమున వా॥ 9-15 దక్కను పీటభూమి, ఖనిజసంపద. 9-30 విజయవాడ వలె.

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 వైందేహి నిద్యనాథ భాగవతార్ (బి) 7-30 మద్రాసు (ఎ) వలె.

మ॥ 12 కార్మికుల కార్యక్రమం, 12-30 మద్రాసు (ఎ) వలె. 1 మహిళామండలి స్వాగతము సందన(పాట), సింహావలోకనము, తెలుగు పాపాయి. సంవత్సరఫలాలు. హాస్యరసస. కె.వి. మాణిక్యం. మంగళం, మంగళం, 1-40 ఫిల్మ్ సంగీతము (బి) 1-50 తెలుగున వా॥ 2 నేపథ్య సంగీతము (బి). 2-15 పిల్లల ఉగాది కార్యక్రమం. 4 పాలఘాట్ కె. వి. నారాయణస్వామి (గాత్రం). 4-30 మద్రాసు(ఎ) వలె.

సా॥ 5-30 మద్రాసు (ఎ) వలె 6-15 తెలుగు కథ (బి). 6-30 గ్రామస్థులకార్యక్రమం, ఋతుచక్రం. సంగీతరూపకమ్ శ్రీ శ్రీ. 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం. ఉగాదిస్తుతి. పంచాంగ శ్రవణం. కె. శ్రీనివాస రోహిణి. 7-30 మద్రాసు (ఎ) వలె. 7-45 రాష్ట్రీ పరిపాలన విషయాలు (ప్రసంగం). 8 టి. సూర్యకుమారి (గాత్రం). 8-30 విజయవాడ వలె. 9 మద్రాసు (ఎ) వలె.

హైదరాబాద్

ఉ॥ 7 తెలుగున వా॥ 7 15 వాగీశ్వరి నారాయణ్ 7-45 సితార్, శంకరరావు. 8 ఆంగ్లమున వా॥ 8-15 ఉమీ. నూరజహాన్ బేగం, 9 ఉర్దూలో వా॥.

మ॥ 12-30 మధురవాణి (బి) 12-50 మహారాష్ట్రీమున వా॥ 1 మజలిస్ (బి). 1-10 కదంబమ (బి) 1-30 ఆంగ్లమున వా॥ 1-40 గీతమంజరి (బి) 1-50 తెలుగున వా॥.

సా॥ 5-30 పిల్లల కార్యక్రమం. 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు. 6-20 ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి (బి). 6 35 నూర్జహాన్ బేగం (గాత్రం). 6-45 గ్రామసీమ పిల్లయని బేగ్. గోటువాద్యము. విశేషాలు. మార్కెట్ వరలు. వాతావరణము. 7 తెలుగున వా॥ 7 15 గ్రామసీమ. స్త్రీల కార్యక్రమము. నిరాశ, సంగీతరూపకము. 7-45 కన్నడమున వా॥ 8 ఉర్దూలో వా॥ 8 పద్య (ఆంగ్ల ప్రసంగం). 8 30 వాగేశ్వరీరాయణ్ (గాత్రం) 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9-30 కవితమ్మేళనం.

తిరుపతి నీటిస్కీముకు ప్రభుత్వ ఆమోదం

పురపాలకసంఘ ధన్యవాదాలు

తిరుపతి, మార్చి 18: నీటికి బహు ఎద్దడిగావున్న ఈ తిరుణంలో, ఈపట్టణానికి నీరు సరఫరాచేసే కల్యాణిస్వర్ణముఖి తిరుపతి మునిసిపల్ నీటిపరిఫరా అభివృద్ధి స్కీమును మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతుందని పురపాలకసంఘంవారు నిన్న కొక తీర్మానం చేశారు.

సమావేశానికి వైస్ చైర్మన్ వి. వెంకట మునిచెట్టి అధ్యక్షత వహించారు. ఈ స్కీము విషయంలో ప్రత్యేకశ్రద్ధ చూపిన ప్రభుత్వ చీఫ్ ఇంజనీరు ఎం. ఎస్. తిరుమల అయ్యంగార్, శానిటరీ ఇంజనీరు రాజగోపాలన్‌గార్లకు కూడా కృతజ్ఞత తెలిపారు. తీర్మానాన్ని ఆర్. పార్థసారథి నాయుడుగారు ప్రతిపాదించగా వి. వి. జగన్నాథరావుగారు బలపరిచారు. (స్వ. వి.)

కదిరి తాలూకాలో నీటిఎద్దడి నివారణ

లారీలద్వారా సరఫరా చేయిస్తామని రెవెన్యూ బోర్డు సభ్యుని హామీ

కదిరి, మార్చి 22: ఈతాలూకాలో యేర్పడిన క్షామ పరిస్థితులను స్వయంగా తెలుసుకొనే నిమిత్తం రెవెన్యూ బోర్డు సభ్యుడు కుద్వాగారు యీ గ్రామం వచ్చినపుడు తాలూకాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు వారిని కలుసుకొని, ఒక విజ్ఞాపన సమర్పించారు. ఈ విజ్ఞాపనాంశాలను సావధానంగా పరిశీలించిన పిమ్మట క్షామ నివారణ పనులు తక్షణం ప్రారంభింపబడునని కుద్వాగారు హామీ యిచ్చారు. బీదలకు, జాయింటు పట్టాదారులకు అప్పులు లభించేలాగున ఉత్తర్వులు చేయవలసిందిగా జిల్లా అధికారులకు సూచించారు.

నీరులేనిప్రదేశములకు లారీలద్వారా సరఫరా చేయించేదనని గూడా కుద్వాగారు చెప్పారు.

ధర్మవరంలో నీటి కరువు

ధర్మవరం, మార్చి 22: ఈ ఊరి కోటలో ప్రజలు నీటికి చాలాయిబ్బంది పడుతున్నారు. కోట అంతటిలోనూ యే మూడు నాలుగో బావులుతప్ప, మిగతా బావులన్నీ ఎండిపోయినవి. నోరుగలవార్లకు తప్ప, మిగతా సామాన్యులకు నీరు చుక్కగూడా దొరకడం లేదు. కలవారు బావులను లోతు తవ్వించు కొంటున్నారు. లేనివారు అలమటిస్తున్నారు. యూనియన్ బోర్డువారు పంపు గొట్టములద్వారా నీటి సరఫరాకు ప్రత్యేకించిన బావిలో గూడా నీరు తగ్గిపోయింది. దూర చెరువులో గాని, గొల్లపల్లెలో గాని బావులు త్రవ్వి గొట్టములద్వారా నీరు సరఫరా చేసేవరకూ, యీ కొటకం తీరే మార్గం లేదు.

లెజిస్లేటివు కవున్సిల్ ఎన్నికలు

దక్షిణ ఉపాధ్యాయుల నియోజకవర్గ ఫలితం

మదరాసు, మార్చి 23: శ్రీ వి. ఆర్. రంగనాథన్ దక్షిణ ఉపాధ్యాయుల నియోజకవర్గంలోని నాల్గు స్థానాలలో నొకదానికి ఎన్నుకోబడినట్లు రిటర్నింగ్ ఆఫీసరు ప్రకటించారు. వీరికి 3854 ఓట్లువచ్చాయి. రావలసినవోటా 2223.

రాత్రి ఓట్లలెక్క ముగించే సమయానికి మిగిలు ఓట్లు, మార్చబడినవిట్లు కలుపగా 2238 ఓట్లు వచ్చినందున శ్రీ అలెగ్జాండర్ పి. జ్ఞానముత్తు కూడా ఎన్నుకోబడినట్లు ప్రకటించబడింది.

ఈనియోజకవర్గంలో నాలుగుస్థానాలకు 15 మంది పోటీచేశారు. 13637 ఓట్లలో 11,246 ఓట్లు పోలైనాయి. 129 ఓట్లు నిరాకరించబడ్డాయి. మిగిలిన రెండు ఫలితాలను రేపు ప్రకటిస్తారు.

ఈనెల 26 వ తే. నుండి 30 తే. వరకూ తిణ్ణకులంలో నన్నయ భట్టారక పీఠం యాజమాన్యమున, నన్నయ జయంత్యుత్సవములు, కవిపండితి సమ్మేళనములు, సాహిత్య సభలు జరుగును.

రైజిస్లేటివు కవున్సిల్ ఎన్నికలు

పురపాలక సంఘ వైఖరిపై పత్రికా రచయితల విమర్శ

గుంటూరు, మార్చి 21: ఈ పట్టణములో నీటియెద్దడిగూర్చి చర్చించుటకు పట్టణ పత్రికా రచయితల అత్యవసర సమావేశం నిన్న సాయంకాలం జమిలి సమ్మేళ్వారుగారి అధ్యక్షతను జరిగింది. గుంటూరులో నీటిపరిస్థితి ప్రమాదంగా పరిణమించినప్పటికి, గత రెండు సమావేశములలోను ప్రధానాంశముగా యీ విషయం చర్చనీయాంశముల పట్టికలో చేర్చబడినప్పటికి, కారణంలేని కారణంగా ఆ రెండు సమావేశములు జరుగనివిలు లేక పోయినందులకు పురపాలక సంఘసభ్యుల బాధ్యతా రహిత నిర్లక్ష్యమును గర్హిస్తూ తీర్మానించారు.

గుంటూరు నీటి పరిస్థితి ఉన్నతాధికారులచే అంతి ప్రమాద పరిస్థితిగా పరిగణింపబడుట లేదనియు, కృష్ణనుండి నీరు రైలుద్వారా తెచ్చుట చాల భారీదనే కారణంగా ఆ ప్రయత్నం విరమింపబడు చున్నదనియు విశ్వసనీయంగా తెలియుచున్నది. ఈ ప్రయత్నం చాల ముఖ్యమైనదనియు, సాధ్యమైనదనియు యీ సభ వారు అభిప్రాయపడుచు అధికారులు యీ ప్రయత్నం కొనసాగించుటకు పూనుకోవలెనని కోరుచున్నాను.

నీటి పరిస్థితిని బాగుపరుచుటకు వున్న నీటి అవకాశము లన్నిటికిని చిన్నయోగించి ఆచరణయోగ్యమైన కార్యక్రమం నిర్ణయించి ప్రారంభించవలసిందిగా పురపాలక సంఘాధికారులను యీ సభవారు కోరుచున్నారు.

ఇచ్చాపురం తాలూకాలో మంచినీటికై ప్రజల తహతహ

కవిట, మార్చి 18: శ్రీకాకుళం జిల్లా కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు బాలకృష్ణగారు పుగారిట్లు వ్రాస్తున్నారు. ఇచ్చాపురం తాలూకా, గొణపుట్టుగ, వరఖబల్లి పుట్టుగ, జగతి, కుసుమపురం, తెజ్జపుట్టుగ, కవిట, మొదలగు గ్రామములలో నీరులేక సుమారు, 8000 వేల ప్రజలు యిబ్బందిపడుచున్నారు. యీ చుట్టుపట్ల 10 మైళ్లలో ఎక్కడ నూతులు గాని, చెరువులు గాని లేవు. యీ విషయమై అనేకసార్లు ప్రభుత్వమువకు మెమొరాండములు ద్వారా తెలిపినప్పటికి ప్రభుత్వం శోక్యం కలుగించుకోకపోవడం శోచనీయం. పంటనే గ్రామానికి 1 నుయ్యి చొప్పున త్రవ్వించకపోయిన ప్రజలకు ప్రాణహానికూడా కలుగ వలదు.

కర్నూలు జిల్లాలో నేరాల పరిశోధన

పోలీసుల వైఖరిపై జిల్లాజడ్జి విమర్శ

మెర్రమట్టం బూరీ కేసులో ఒకనికి కొరిశిక్ష: 7 గురి విడుదల

కర్నూలు, మార్చి 18: కర్నూలు జిల్లాలో యీ జిల్లాలో పెద్ద నేరాల పరిశోధన పోలీసు శాఖకు చెందిన ఒక స్టేషనుగ్రైటరు, లేక హెడ్ కాన్‌స్టేబిల్ చేయుచున్నందువల్ల అది సక్రమంగా లేక నిజముగా ఖూనీచేసినవారు తప్పించుకొనిపోవుచున్నందువల్ల నేరాలు యెక్కువగుచున్నవి" అని కర్నూలు జిల్లా సెషన్సు జడ్జి యస్. కృష్ణయ్య శెట్టిగారు నందికొట్కూరు తాలూకా మెర్రమట్టంగ్రామమునకు చెందిన మూలపీ కొరి బాలయ్య మరి ఏడుగురుపై పదరు గ్రామములకు చెందిన బాకన్న అను వతిని దంపివారిని చేసిన కేసులో తీర్పు చెప్పుచూ నుడివిరి.

ప్రాసిక్యూషనువారి కథనము ప్రకారం దనిపోయిన బాకన్నకు ముద్దాయిలలో కొంతమందికి దారి విషయమై మనస్పర్థలు వుండెను. గ్రామము పొరంబోకు నొకదానిని బాకన్న సేద్యము చేయుచుండగా ముద్దాయిలందరూ అచ్చటికి పోయి అతనిని దున్నకుండా చేసిరి. ఆ దినం బాకన్న యింటికివచ్చి ముద్దాయిలను తిట్టుచుండగా మరం వీరాస్వామి బాకన్నను చెప్పులతో కొట్టెను. బాకన్న కూడా తిరిగి అతనిని అదే చెప్పులతో కొట్టెను. యిది జరిగిన కొద్ది రోజులకు 27-6-50 వ తేదిన ముద్దాయిలందరూ ఒకటిగాచేరి బాకన్నను బాగా కొట్టిరి. అందుపై బాకన్న ముద్దాయిలపై ఎస్ మేజస్ట్రీటు కోర్టులో పిర్యాదు చేసెను. అటుతర్వాత గ్రామములో నుండితన ప్రాణమునకు హాని కలుగునని భయముతో కొక్కరంభ గ్రామముపోయి నివసించుచు, భార్య పిల్లలను మాత్రం యెర్రమట్టములోనే ఉంచెను. 14-6-51 వ తేదిన నందికొట్కూరులో కేసు ఉండగా, ముందురోజు కేసువిషయమై యెర్రమట్టమునకు వచ్చి తిరిగి వెళ్లుచుండగా సిద్దగుంట దగ్గర ముద్దాయిలందరూ పాంచియుండి బాకన్నను పొడిచి చంపిరి. ఆ సమయములో అతనివెంట వుండిన కొక్కరంబ నాగన్నకుకూడ గాయములు తగిలెను.

ముద్దాయిలందరూ తాము నిర్దోషులమనిరి. ఒకటోముద్దాయి మాలక్షి కారి బాలయ్య బాకన్న తదితరులు అరోజు నన్ను తనవే యీ టెలతో పొడిచి తీవ్రగాయములు కలిగించినందువల్ల తాను చికిత్సకొరకు ఆస్పత్రిలో పడియుంటినని కౌనతాను నిర్దోషినని తెలిపెను. రెండవ ముద్దాయి తాను గ్రామములో నేలేనని నెను. అయిదో ముద్దాయి ఈర్ష్యవల్ల తన్ను నిష్కారణముగా చెర్పించెను. అనెపర్లు ముద్దాయిలను నిర్దోషులనిరి.

జడ్జిగారు, తీర్పులో ముద్దాయిలందరూ నిర్దోషులని చెప్పుటకుసీలు లేదనిరి. ఒకటో ముద్దాయి దబ్బల వల్లనె బాకన్న చనిపోయినట్లు ఋజువు చేయబడినదనిరి. మిగిలిన ముద్దాయిలకు చనిపోయిన బాకన్నకు ద్వేషమున్నట్లు ఋజువుచేయబడలేదనియు గ్రామములోని కుట్రదారులు నేరము చేసిన వారిలో యెక్కువ మందిని చేర్చుటకు ప్రయత్నించి అందరిని చేర్చడమువల్ల నిజమైన ముద్దాయిలు యెవ్వరో తేల్చుటకు వీలు లేకపోవుచున్న సేనియు, అదిగాక యిమర్చబడినవారు నేరము చేసిన వారి పగ తీర్చుకొనుటకు ప్రయత్నించడమువల్ల నేరములు యెక్కువగుచున్నదనియు నుడివిరి. అదిగాక పోలీసు శాఖలో పరిశోధనచేయుటకై ఒక స్టేషను రైటరును లేక హెడ్ కానిస్టేబిల్ నూ పంపియున్నందువల్ల వారి పని సంతృప్తికరముగా చేయక సరియైనవారిని పట్టుకొనక విడిచిపెట్టుచున్నందువల్ల నేరములు యెక్కువగుచున్నవని అభిప్రాయపడిరి. 1 వ ముద్దాయికి ఉరిశిక్షవిధించి మిగతా 7 గురును వదలిపెట్టుట కుత్తరువుచేసిరి.

ఆంధ్ర విశ్వ విద్యాలయ ఎం. ఎస్. సి. డిగ్రీ

యం. కొంతిరాజ్ ఉద్యోగారుమెంటరీతిరగతి (కెమిస్ట్రీ) ఎం. ఎస్. సి. డిగ్రీకి అర్హులని ఆంధ్ర విశ్వవిద్యాలయ సిండికేట్ వారు నిశ్చయించారు.

మద్రాసు రాష్ట్రంలో మంత్రివర్గ నిర్మాణం

కొత్త ఎం. ఎల్. ఎ. ల ప్రసంగాలు

తెనాలి, మార్చి 19: ఎన్నికలలో ప్రజలు కాంగ్రెసు వారిని ఓడించి, తమకు కాంగ్రెసేతర ప్రభుత్వమే కావాలని స్పష్టంచేశారని ఎం. ఎల్. ఎ. వి. ఎస్. కృష్ణగారు నిన్న ఇక్కడ జరిగిన ఒక బహిరంగసభలో ఉపన్యసిస్తూ అన్నారు. డెమొక్రాటిక్ ఫ్రంట్ ఆమోదించిన కనీస కార్యక్రమాన్ని వారు వివరించారు. కాంగ్రెసును ఓడించి అన్ని పార్టీలూ బజాలుకలిసి మిశ్రమ మంత్రివర్గం ఏర్పాటుచేసి, ప్రజల స్థితిగతులు మెరుగ దొందుకు కృషిచేయాలన్నారు. డెమొక్రాటిక్ ఫ్రంట్ కార్యక్రమాన్ని ప్రజలెంతో అభిమానించినా, ఆర్థికాభివృద్ధి నిరోధక శక్తులు గుర్తుచప్పుడు కాకుండా పని చేస్తున్నాయనీ, ప్రజలను అపమార్గంలో పెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనీ, ప్రజలకు కొత్త శృంఖలాలు తగిలించేందుకు పెద్ద కుట్రజరుగుతున్నదనీ స్వేచ్ఛగా బోరె ప్రతి పౌరుడూ ఇదిగమనించి ఈకుట్రనుభగ్నంచేయాలనీ అన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌ను నిందించిన రంగాగారూ వారి అనుయాయులూ, ఓటర్లకు తాము చేసిన వాగ్దానాలను విస్మరించి, ఆకస్మికంగా కాంగ్రెస్‌తో బుజాలుకలిపి మంత్రివర్గనిర్మాణానికి పూనుకోవడం మరీ శోచనీయం అన్నారు.

ఆంధ్రరాష్ట్రం విషయమై ప్రసంగిస్తూ, ఇందుకు ప్రధానమంత్రి తెలిపిన ఆటంకాలు ప్రజా స్వామ్య సిద్ధాంతాలకు ప్రతికూలంగా, బాధాకరంగా వున్నాయన్నారు.

మరొక కొత్త ఎం. ఎల్. ఎ. కోలా సుబ్బారెడ్డిగారు, గుంటూరుజిల్లా మెట్ట తాలూకాలలో క్షామపరిస్థితికి తిసప్రచారం జరగలేదనీ, అనేకకుటుంబాలు తిండిలేకోసం, పనికోసం వలసపోతున్నవనీ వెంటనే తిసహాయం జరగకపోతే పరిస్థితి విషమిస్తుందనీ అన్నారు.

ఇంకో కొత్త ఎం. ఎల్. ఎ.లు ఎం. నారాయణస్వామి, జి. జోసెఫ్‌గార్లు, మాట్లాడాక ఆర్. అమ్మయ్యగారి వందనాలతో సభ ముగిసింది. సభకు కె. కోటయ్యగారు అధ్యక్షతవహించారు.

ఈవారం నుండీ రెట్టింపు పంచదార

మదరాసు, మార్చి 24: పంచదార పుష్కలంగా వున్నందున ఈ వారం పంచదార కోటాను రెట్టింపుచేశారు. ఏడువారాలవరకు ఇల్లాగే ఇస్తారనీ ఆవిధంగా వుత్తర్వులు జారీచేస్తారని తెలుస్తోంది.

నిన్నటినుండి రేషను దుకాణములలో 7 ఔన్సుల చొప్పున బియ్యం ఇవ్వటం ప్రారంభిమైంది.

స్త్రీల ఆహార సలహాసంఘం

మద్రాసు, మార్చి 22: మన్నరాష్ట్ర స్త్రీల ఆహార సలహాసంఘం మిస్ మియర్సన్‌గారి అధ్యక్షతను, సేవాసమితివారు వి. భాగ్యంగారి అధ్యక్షతను జింగాన్నాక్ బ్బులో నిన్న సమావేశమై రాయలసీమకు సహాయ పడటానికి క్షామ నివారణలు కార్యాలు కొనసాగించడానికి తీర్మానించారు. మిస్ మియర్సన్‌గారు గిట్టుఅప్ సర్వీసుకు గవర్నరు శ్రీ ప్రకాశగారు అధ్యక్షులుగాఉండి అంగీకరించారని తెలియచేశారు. రాష్ట్ర క్షామనిధికి బీద పిల్లలకు రూ 5,000 లు ఇస్తున్నట్లు తెలియచేయబడింది.

అఖిలభారతి జైనసంఘ మద్రాసు శాఖ అధ్యర్యాన రాయలసీమ క్షామ నివారణ సంఘం ఒకటి స్థాపించబడింది. దాని కార్యదర్శి కె. ధారివాల్ గారు ఒక ప్రకటనచేస్తూ విరాళాలు పంపేవారు గిడ్డంగివీధి నెం 20 ఇంట్లోఉన్న సంఘంపేర విరాళాలు పంపాలని తెలుపుతున్నారు.

ఆంధ్ర భారతి హరిజన సంఘ కార్యనిర్వాహకులు

మదరాసు, మార్చి 24: ఆంధ్ర భారతి హరిజన సంఘ సర్వసభ్యులు కొండితోపు గ్రామంలో శ్రీ తిట్టా రాఘవాచారిగారి అధ్యక్షతన క్రింద సమావేశమై శ్రీ నిప్పట్ల రోశయ్యగారిని అధ్యక్షుడుగను శ్రీ గడ్డం బాలకొండయ్యగారిని ప్రధాన కార్యదర్శిగను ఎన్నుకున్నారు.

శ్రీ కోడా చినరాఘవయ్య ఉపాధ్యక్షులుగను, డి. యస్. వరదయ్య సహాయ కార్యదర్శిగను, కె. పి. మునుస్వామి కోశాధికారిగను ఎన్నుకోబడ్డారు.

సర్వసభ్యసమావేశంలో శ్రీ కర్లపాటి అప్పారావు, నింజమూరి రంగాచారి, డాక్టరు యు. కృష్ణారావు ఎం. ఎల్. ఏ. గ్రామపెద్ద గోసాల రాఘవులు, తిట్టా రాఘవాచారిగార్లకు సలహాదార్లుగాకూడా ఎన్నుకున్నారు.

విచిత్ర సృష్టి

హిందూపురం, మార్చి 21: గత సోమవారంనాడు ఇచ్చటికి సమీపమున నున్న పెద్దరెడ్డిపల్లి గ్రామంలో ఒక గొర్రెకు ఒకతల, రెండుకళ్లు, మూడు కేతములు, ఆరుకాళ్లు, రెండుతోకలు గల గొర్రెపిల్ల పుట్టినది. అయితే గొర్రె యీనక పూర్వమే గర్భములో పిల్ల దనిపోయింది. మూడు రోజులుగా బాధపడుచుండగా ఆ గొర్రెను కోసి, పిల్లను బయటికి తీశారు. స్